ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Dialy Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

112639

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోను ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5-00	5-65	6-40
మూడు నెలలకు	14-88	16-90	19-00
అర్ధ సంవత్సరానికి	29-76	33-75	38-00
సంవత్సరానికి	59-52	67-00	75-50

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం ప్ర)

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఒకసంవత్సరమ్యారంటీ * ఫోన్:72247 - గ్రామ్స్:TEXMOTOR
నకిలీలపట్ల మోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ 43-129, సాత్రాజ్‌పేట్, సికింద్రాబాద్-3

సంపుటి : 12 సంచిక 189 * సికిందరాబాద్ 12—4—1972 బుధవారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

విదేశీయులు వైదొలగినప్పుడే తూర్పు, ఆగ్నేయాసియా దేశాలలో శాంతి

దౌత్యశాఖాధిపతుల సమావేశం ప్రారంభిస్తూ ప్రధాని ఉద్ఘాటన

భారత దేశానికి రాజ్య విస్తరణ కాంక్ష ఏమాత్రంలేదని తిరిగి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (పి.టి.ఐ)

పొరుగుదేశాల భూభాగాలను ఆక్రమించుకొనాలని కాని, లేక వానిపై రాజకీయ ప్రాబల్యాన్ని పలుకుబడిని సంపాదించాలని కాని భారత దేశానికిలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ స్పష్టం చేశారు

పొరుగుదేశాలు పటిష్ఠంగా స్థిరమైన వైఖరులను కలిగి ఉండాలని బాహ్య ఒత్తిడులను తట్టుకొనగలిగేంత సమర్థంగా ఉండాలని భారతదేశం ఆకాంక్షిస్తున్నదని ఆమె తెలిపారు

దక్షిణ ఆసియా, ఆగ్నేయ ఆసియాలోని 28 దేశాలలో కలభారత రాయబారుల సమావేశంలో ప్రధాని ప్రసంగిస్తూ భారతదేశానికి నాయకత్వ కాంక్షలేదని పొరుగుదేశాలతో స్నేహాన్ని సహకారాన్ని కోరుతున్నదని ప్రధాని సూచించారు పొరుగుదేశాలనగా సింహళం నేపాల్ పాకిస్తాన్ మొదలైన దేశాలని ఆమె అన్నారు

ఆగ్నేయ ఆసియా తూర్పు ఆసియా ప్రాంతం భారతదేశానికి ప్రధానమైనదని ఈ ప్రాంతంలో అంతర్జాతీయ శాంతి నెలకొనగలదని ప్రధాని అభిప్రాయ పడినారు

మనదేశం ఎదుర్కొనే వివిధ అంతరాయాలకు సమస్యలపైన అంతర్జాతీయ సమస్యలపైన ప్రభుత్వ అభిప్రాయాలను ఆలోచనా విధానాన్ని తెలిపే నిమిత్తం ఈ రాయబారుల ఇద్దరోజుల సమావేశాని కి నేతృత్వం ఏర్పరచినది దీనికి సోవియెట్ యూనియన్‌లైనా లోకంలోని మన రాయబారులు కూడా హాజరవుతున్నారు. గత సంవత్సరం ముఖ్యంగా బంగ్లాదేశ్ కిష్టతల సమయంలో మన రాయబార కార్యాలయాలు సమర్థంగా పని చేశాయని ప్రధాని అభినందించారు ప్రమత్తత విరిపత వనికిరాదని ఇప్పుడు కూడా అప్రమత్తంగా వ్యవహరించ వలసిన అవసరంకలదని ఆమె అన్నారు.

మన దౌత్య వ్యవహారాలు దేశపు పాతివడికి విధానాలను లక్ష్యాలను అవగాహన చేసుకొనాలని అభిన విధానం మన విదేశాంగ నీతికి పాతివడిగ అని ఇతరుల లోకిం లేకుండా జాతీయ ప్రయోజనాల రక్షణ పూర్తి స్వాతంత్ర్యాన్ని అనుభవించడమే మని లక్ష్యమని ప్రధాని తెలిపారు.

ఇంతకు కితం భారతదేశం అభిన విధానాన్ని విమర్శించినదేశాలు కొన్ని ఇప్పుడు మనం అభిన విధానాన్ని విడిరాదని కోరుతున్నాయిని, అభిన విధానాన్ని అనుసరించడం లేకపోతే అంటున్నాయని భారతదేశం అభిన విధానాన్ని విడనాడలేదని ఆమె పకటించారు ఈ సమావేశానికి విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ అధ్యక్షతవహించారు

కాంగ్రెస్‌కు ఎప్పుడూ విధేయుడుగానేఉన్నట్టు రాజారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

సికింద్రాబాద్ ఏప్రిల్ 11

"నేను నా విద్యార్థిదశ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా వివిధ సామాజిక రాజకీయ కార్యక్రమాలలో పాల్గొన్నాను వదవిలో ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ పార్టీ ప్రగతికి ఎప్పుడూ కృషి చేసాను గత సంవత్సరం పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి నేనుపార్టీ కార్యకర్తలుఎంతోకృషిచేసాము" అని సికింద్రాబాద్‌జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె ఆర్ రాజారెడ్డి ఒక ప్రకటనలో స్పష్టం చేసారు

రాజ్యసభ ఎన్నికలలో పార్టీ అభ్యర్థి ఓటమికి కృషి చేసారన్న ఆరోపణపై పి సి సి అధ్యక్షుడు నస్పెండ్‌చేసిన 14 మంది సభ్యులలో శ్రీ రాజారెడ్డి ఒకరు.

"జిల్లా కాంగ్రెస్ కార్యకర్తగా నాపై ఉంచిన బాధ్యతలను ఎప్పుడూ నిర్వర్తించాను, జిల్లాలో పార్టీవ్యవస్థతక్కు తీవ్రమైన దెబ్బను కాంగ్రెస్‌లోనున్న నిర్మాణ బాధ్యతను స్వీకరించడమేగాక దానిపై ఇప్పటివరకు లక్షన్నరరూపాయల వ్యయపరిచాను" అని ఆయన ఈ పకటనలో పేర్కొన్నారు

విధానసభ ఎన్నికలలో సానిరకాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసినట్లాపై వరిశీలకులు చేసిన సిఫార్సుల తర్వాత కూడా ఎట్టి చర్యలు తీసుకోలేదనీ తాను మాతృశ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వానికి జాతీయ కాంగ్రెస్‌కు విధేయుడుగానే ఉంటానని శ్రీ రాజారెడ్డి పేర్కొన్నారు

ఏది ఏమైనప్పటికీ తన నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావుతో ఈ సందర్భంలో కలసుకోగలనని శ్రీ రాజారెడ్డి స్పష్టం చేసారు.

రాజ్యాంగ సభలో జిన్నా టోపీలు

ఢాకా ఏప్రిల్ 11 (పిటిఐ)

బంగ్లాదేశ్ రాజ్యాంగ పరిషత్తు సభ్యులలో కొందరు "జిన్నా టోపీలు" ధరించి ఉన్నారనే విషయాన్ని నేడు సభలో ఒక సభ్యుడు స్పీకర్ దృష్టికి తెచ్చారు

జిన్నా టోపీలంటే సభ్యులకు అసహ్యమని వెనకటి పాకిస్తాన్ పాలకులను అవినీతులకు శిక్షార్హుని ఆ సభ్యుడు అన్నారు

సభ్యుడు ప్రసంగానికు తెచ్చిన అంశంపై స్పీకర్ పి అబుల్ హమీద్ తూలింగ్ ఏమీ యివ్వలేదు.

విద్యుచ్ఛక్తి కోసం రేపు పొరుగు రాష్ట్రాలకు రాష్ట్రమంత్రి ప్రయాణం

హైదరాబాద్, ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

రాష్ట్రవ్యాప్తంగా ఎదురవుతున్న విద్యుచ్ఛక్తి కొరత నివారణ కృషిలో భాగంగా రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీమతి పి జయప్రద మైసూర్ తమిళనాడు రాష్ట్రాలకు గురువారంనాడు వెళుతున్నారు. కితం సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌కు ఈ రాష్ట్రాలు విద్యుచ్ఛక్తి సరఫరా జరిపినవి

విశాఖపట్నం జిల్లాలోని రేవు, రేల్వే యార్డు, నౌకా కేంద్రానికి విద్యుత్ కోత మినహాయింపు ఇచ్చినా లక్షువరిశ్రమలతో సహా అన్ని పరిశ్రమల పైన విద్యుచ్ఛక్తి నియోగంలో కోత అమలులో ఉన్నది

వంశధార పాత్రపెక్కుకు కేంద్రంనుండి సాంకేతిక అనుమతి లభించినదని పెద్ద నీటివనరుల మంత్రి పి నరసారెడ్డి ఇక్కడ తెలిపారు

ఇరాన్ భూకంపంలో మృతులసంఖ్య 4 వేలు పెరిగినట్టు అంచనా

టెహరాన్ ఏప్రిల్ 11 (ఎపి)

ఇరాన్ భూకంపంలో మరణించినవారి సంఖ్య నాలుగు వేలకు పైగా ఉంటుందని సహాయ కార్యక్రమాల డైరెక్టర్ పహ్లుద్ పహలి నేడు ఇక్కడ పకటించారు.

కూలిపోయిన శిథిలాల కింద ఇంకా ఎన్ని మృతదేహాలు బైటపడేదీ భగవంతుడికే తెలియాలని ఆయన అన్నారు.

భూకంపంలో ఎంత మంది మరణించినదీ నిశ్చితంగా తెలియడానికి మరికొన్ని రోజులు పడుతుందని అనుకొంటున్నారు.

యుద్ధ సమయంలోవలె భారీ యెత్తున సహాయ కార్యక్రమాలు అమలు జరుగుతున్నట్టు అసోసియేటెడ్ ప్రెస్ విలేకరి ఏరాత్ నుండి పంపిన సందేశం పేర్కొంటోంది. వేలకొద్దీ సైనికులు సహాయం అందజేస్తున్నారు వైద్య సహాయాలను దుప్పట్లను పంపిస్తున్నారు

నేడు కూడా తెలతెరుజామున అనేక పొర్లు భూమి కంపించింది కొండచరియలు విరిగిపడటం వరదలు రావడంవల్ల పంటలు నీటమునిగాయి. కమ్యూనికేషన్ నౌకా కార్యాలు పూర్తిగా దెబ్బతినడంవల్ల మరణాలకు సంబంధించిన వివరాలను సేకరించడము సాధ్యంకావడంలేదు.

"పార్టీ బహిష్కరణ కర్మమవిరుద్ధం"

కాను వెంగళరెడ్డి వాదన

గుంటూరు, ఏప్రిల్ 11 (యు ఎన్.ఐ)

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు సాగించినటుగా ఆరోపణపై కాంగ్రెస్ పార్టీనుండి తన సస్పెన్షన్ "పాలా అక్రమమనీ, అసమర్థనీయమనీ, నియమ విరుద్ధమనీ" వర్ణిస్తూ, ఈ వ్యవహారాన్ని సమగ్రంగా పరిశీలించితనకు న్యాయం చేయవలసిందిగా ఎ ఐ సి సి కి గుంటూరు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ కాను వెంగళ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఎ ఐ సి సి పరిశీలకుని సలహాపై తాను జిల్లాలోని పెక్కు నియోజకవర్గాలలో పర్యటించి, అసెంబ్లీ ఎన్నికలలో పార్టీఅభ్యర్థుల విజయానికై కృషి చేశానని ఆయన తెలిపారు గత 28 సంవత్సరాలుగా తాను కాంగ్రెస్‌కు సేవ చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

అస్వస్థత కారణంగా తాను గత మార్చి 21 నుండి నేటిదాకా హైదరాబాద్‌కు వెళ్ళనే లేదని శ్రీ వెంగళరెడ్డి పేర్కొన్నారు.

బెంగాల్ విధాన సభ పావుగంట వాయిదా

కలకత్తా, ఏప్రిల్, 11

కోరంలేక పోవడంవల్ల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ సమావేశం నేడు పావుగంట సేపు వాయిదా పడింది.

నేడో రేపో బంగ్లాదేశ్ మంత్రివర్గం విస్తరణ

ఢాకా, ఏప్రిల్ 11 (యు ఎన్.ఐ)

షేక్ ముజిబుర్ రహమాన్ నాయకత్వంలోని బంగ్లాదేశ్ మంత్రివర్గాన్ని ఒకటి రెండురోజులలో విస్తరించనున్నట్టు విశ్వసనీయవిరాజవారు చెప్పారు

ప్రస్తుతం 15మంది సభ్యులతో కూడిన మంత్రివర్గంలో ఐదుగురు మొదలు ఏడుగురువరకు కొత్తవారికి స్థానం యివ్వనున్నట్టు అదేవర్గాలవారు తెలిపారు.

గలభావల్ల బీహార్ విధానసభ 15నిమిషాలు వాయిదా

పాట్నా ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

ఫూల్పూర్ జిలాలోని ఒక గ్రామంలో ఈ నెల 8వతేదీ పోలీసు కాల్పుల గురించి బీహార్ విధానసభలో వేడు వడుత్వంచేసిన వకటనపై తీవ్రస్థాయిలో తాలోవదాలు గలభా చెలరేగిన వలితంగానతను 15నిమిషాలసేపు తాయిదావేయవలసివచ్చినది.

బిహటాక్ గ్రామంలో పాయుధులైన గ్రామస్థులు పోలీసులపై దాడిచేయగా పోలీసులు 21రౌండు కాల్పులు జరిపారని రెవిన్యూ మంత్రి శ్రీ చంద్రశేఖర్ సింగ్ తెలిపారు కాల్పులలో ఒక మహిళతో సహా ఇద్దరువ్యక్తులుమరణించారు వరోవ్యక్తి గాయపడ్డారు

బోరీశేషు దర్యాప్తుకోసం పోలీసులు ఆ గ్రామానికి వెళ్ళారనీ దొంగసొత్తును స్వాధీనం చేసుకొని నిందితులతోసహా తిరిగి వెడుతున్నపుడు పోలీసులపై గ్రామస్థులు దాడిచేశారనీ ఆ సంఘటనలో ఇద్దరు పోలీసులతోసహా ఆరుగురు గాయపడ్డారని మంత్రి వివరించారు.

మధ్యప్రదేశ్ బందిపోటు దొంగలు 250 మంది లొంగిపోయే అవకాశం

పర్యవేక్షణకై జౌరాకు జయప్రకాశ్ ప్రయాణం

గ్వాలియర్, ఏప్రిల్ 11 (పిటిఐ)

చంబల్ లోయలో దోపిడి దర్యాప్తును కొనసాగించే దొంగముఠాలు వడుత్వానికి స్వచ్ఛందంగా లొంగిపోవడంలో తోడ్పడే నిమిత్తం సర్వోదయనాయకులు జయ ప్రకాశ్ నారాయణ ఢిల్లీనుండి జౌరా వెళుతూ ఇక్కడికి వచ్చారు జౌరా మొరెనా జిల్లాలోని తాలూకా కేంద్రం

జయ ప్రకాశ్ వెంటనేడు ఇక్కడికివచ్చిన మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి పి సి సేథీ భోపాల్ వెళ్ళిపోయారు

జౌరాకు 15 కిలోమీటర్ల దూరంలో గల పాగా డాకీ బంగళాలో దోపిడి దొంగల నాయకులతో జయ ప్రకాశ్ నారాయణ్ నేడు తుది విడత సంప్రతింపులు జరిపారు. పర్యేక్షక అధికారులతో దాదాపు 250 మంది దొంగలు లొంగిపోయే అవకాశం ఉన్నది.

భారీఎత్తున ట్రాన్సిస్టర్ టెలివిజన్ సెట్లు ఉత్పత్తి

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ పథకం: వర్తమాన సంవత్సరంలో 50 లక్షలు లాభార్జన

హైదరాబాద్ ఏప్రిల్ 11 (యు.ఎన్.ఐ)

ట్రాన్సిస్టర్ టెలివిజన్ సెట్లను ఈసంవత్సరాంతంలోగా మార్కెట్లో ప్రవేశపెట్టాలని రానున్న రెండేండ్లలో కంప్యూటర్లను ఉత్పత్తి చేయాలని భారత ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ (ఇ సి ఐ ఎల్) తలపెట్టింది

పరిశ్రమరంగంలోని ఈ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ ఎస్ రావు పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ. తమ సంస్థ తయారుచేసున్న టెలివిజన్ సెట్లకువిదుతు వారకం తక్కువని కాల్పులతో తయారైన సెట్లకన్న మెరుగైనదనీ ఆయన అన్నారు

అంతేకాక ఉత్తరపా టెలివిజన్ సెట్లకు మరమత్తులుచేయడం కూడా సులభం.

ఇకకంప్యూటర్ విషయం పేర్కొంటూ 1972-73 నాటికి సమూలా సిద్ధం కాగలదని వివిధ రకాల పరిశ్రమలలో ఆటోమేటిక్ కంట్రోల్స్‌కు. సాంకేతిక సమాచార విశేషణ అవసరాలకు ఉపయోగపడగలదని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఒక అమెరికన్, ఒక బ్రిటిష్ సంస్థ మాత్రమే ఇలాటి కంప్యూటర్లను మన దేశంలో తయారుచేస్తున్నాయి

ఈ ఆర్థిక సంవత్సరంలో తమసంస్థ 50లక్షల రూపాయల లాభం ఆర్జించినదని ఆయన పేర్కొన్నారు.

ఈ సంవత్సర కాలంలో 45 లక్షల రూపాయల కంప్యూటర్లను తమ సంస్థనిర్మించినదని ఆయన తెలిపారు

1971లో తమ సంస్థ తలపెట్టిన ఐదేండ విస్తరణ పథకద్వారా పదకొండున్నర కోట్ల పెట్టుబడితో 6వేల 4 వందలమందికి జీవనోపాధి కల్పిస్తూ ఏటా 23 కోట్లరూపాయల సామగ్రులు ఉత్పత్తి కాగలవని ఆయన తెలిపారు

1975-76 సంవత్సరానికల్లా తమసంస్థ 21 కోట్ల రూపాయల సామగ్రులు విక్రయించే స్థితికి రాగలదని ఆయనఅన్నారు 20 వేల టెలివిజన్ సెట్ ఉత్పత్తికి అనుమతిఉన్నా 1972-73 సంవత్సరం నుండి మార్కెట్‌లో టెలివిజనినిబట్టి రోజేల నుండి 10 వేలదాకా సెట్ల తయారీకి తలపెట్టామని ఆయన తెలిపారు

నదీ జలాల సంపద వినియోగానికి జాతీయ విధానం

లోక్‌సభలో డాక్టర్ కె ఎల్ రావు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

సేద్యపు నీటి ఉపయోగానికి సంబంధించిన జాతీయ విధానాన్ని రూపొందించడానికి వడుత్వం ఆలోచిస్తున్నదని నేడు లోక్‌సభ ప్రశ్నల సమయంలో జరిగేవని విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె ఎల్ రావు తెలిపారు అవసరమయ్యే పక్షంలో ఈసందర్భంగా అంతర్ రాష్ట్ర నదీజలాల వివాద చట్టాన్ని సవరించుతామని ఆయన అన్నారు

కేంద్రం తుది నిర్ణయాన్ని తీసుకొనే ముందు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంప్రతించడం తగునని పి వెంకటసుబ్బయ్య చేసిన సూచనతో డాక్టర్ రావు ఏకీభవించారు

జాతీయ జాతీయ అవసరాల దృష్ట్యా సేద్యపు నీటిని అభివృద్ధి పరచడానికి వినియోగంలోకి తేవడానికి జాతీయ విధానం అవశ్యకత రోజు రోజుకూ పెరుగుతున్నదని డాక్టర్ కె ఎల్ రావు వివరించారు

సర్వీత కాలంలోగా విదేశీరుణాలకు స్వస్తి చెప్పడానికి కృషి

నాలుగవ ప్రణాళికా అర్థాంతర సమీక్షపై రాజ్యసభలో సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

ఆర్థిక స్వరాజ్య లక్ష్య సాధనలో భాగంగా నిర్ణీతకాలంలో విదేశీసహాయాన్ని మానివేయడం ఐదవ పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యాలలో ఒకటని నేడు రాజ్యసభలో ప్రణాళికా మంత్రి సి. సుబ్రహ్మణ్యం తెలిపారు

నాలుగవ ప్రణాళిక అర్థాంతరసమీక్షకు తీర్మానాన్ని ప్రతిపాదించుతూ విదేశ సహాయ పరిమాణాన్ని సాధనికి తగ్గించడం ఒక అడుగుముందుకు వేయడమవుతుందని ఆయన అన్నారు

మూడవ ప్రణాళిక ఆఖరు వరకు విదేశాల నుండి ఆర్థిక సహాయాన్ని సాధనికి తగ్గించుకుతున్నామని ఇప్పుడు అంతకన్నా అధికంగా తగ్గించుకొనకపోయినా ఆ స్థాయిని కొనసాగించగలమని విశ్వసిస్తున్నట్లు ప్రణాళిక మంత్రి సూచించారు

విదేశాలనుండి తక్కువ రేటుకు ఆహార ధాన్యాలను పొందడాన్ని 1971 వరకు జరిపించేసామని నిర్ణయించుకున్నప్పటికీ విదేశీ ఆర్థిక సహాయానికి వ్యక్తి చెప్పడానికి తగు కార్యక్రమాన్ని నిర్ణయించకొని మరో అడుగుముందుకు వేయాలని ఈ లక్ష్యంతో ఐదవ ప్రణాళికను రూపొందించుకొనాలని సుబ్రహ్మణ్యం అన్నారు

విదేశీ ఆర్థికసహాయాన్ని స్వీకరించడం మానివేయడంతోపాటు దిగుమతులను తగ్గించుకొనడం, ఎగుమతులను పెంపొందించడానికి కృషిచేయడం, దేశీయ ఆదాయ వనరుల సమీకరణ ఖర్చు విషయంలో ఆర్థిక క్రమశిక్షణను పాటించడం స్వయం. ఆధారితానికి రావడానికి ముఖ్యవసరాలని ఆయన వివరించారు

ప్రస్తుత ఆర్థిక సంవత్సర వార్షిక ప్రణాళికలో దారిద్ర్యాన్ని తొలగించేవైపుగా నిర్మాణించడానికి చర్యలను పాటించాలని ఐదవ ప్రణాళికలో గరీబీహటావో లక్ష్య సాధన ప్రధానాంశంగా ఉండగలదని వైజ్ఞానిక, సాంకేతికరంగాలలో కూడా అభివృద్ధిని సాధించుతామని సుబ్రహ్మణ్యం తెలిపారు

రానున్న ఐదుసంవత్సరాల వరకు దేశపు కనీస అవసరాల పూరికి కాబద్ధమైన కార్యక్రమాన్ని నిర్ధారించడం అవసరమని నిరుద్యోగ నిర్మూలనకు మన కృషి అంతా కేంద్రీకృతమై ఉండగలదని కేంద్ర ప్రణాళిక మంత్రి సూచించారు

భూసంస్కరణలకు అధిక ప్రాధాన్యాన్ని ఇస్తామని నిర్వర్తించవలసి బాధ్యతలు అధికము జటిలమని కనికిటుగా కష్టించి పని చేసినే లక్ష్యాన్ని అందుకొనగలమని ఆయన పేర్కొన్నారు

నేపాల్‌లో బంగ్లాదేశ్ దౌత్య ప్రతినిధి అధికార పత్రాల సమర్పణ

కాట్మండు, ఏప్రిల్ 11 (పిటిఐ)

నేపాల్‌లో బంగ్లాదేశ్ దౌత్యాధికారిగా మునవిఖరీరహమాన్ తమ అధికార నియామకం పత్రాలను నేడిక్కడ ప్రధానికి రిసిడి టిస్తూకు సమర్పించారు

రహమాన్ వయస్సు 50 సంవత్సరాలు లోగడ నేపాల్‌లోని పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో ఆయనఅధికారిగాఉన్నారు

మెట్రిక్ పరీక్షాపత్రం కఠినంగా ఉన్నదని బోర్డుకార్యాలయం దగ్ధం

శ్రీనగర్‌లో విద్యార్థుల చర్య

శ్రీనగర్ ఏప్రిల్ 11 (పిటిఐ)

మెట్రిక్యులేషన్ పరీక్షాపత్రము కఠినంగా ఉన్నదని నేడు ఇక్కడి విద్యార్థులు హయ్యర్ సెకండరీబోర్డు కార్యాలయాన్ని దగ్ధం చేసారు

ప్రశ్నా పత్రం కఠినంగా ఉన్నందుకు నిరసనగా అమ్మాయిలు కూడా విద్యార్థులతో సహా విద్యార్థులంతా పరిక్షహాలు విడిచి వెళ్ళారు. మరి రెండు పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు కిటికీలద్దాలు గుమ్మంతలుపులు బద్దలు కొట్టారు.

గత వారం పి యు సి విద్యార్థులు కూడా ఇలాగే ప్రవరించారు

బస్తా నాణేల స్వాధీనం

బొంబాయి, ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

కేంద్ర బొంబాయిలో మూలీచంద్ హజారీమల్ అనే వ్యక్తి నివాస గృహంలో చిన్న బాణెలు నిండి ఉన్న గోనె సంచిని పోలీసులు స్వాధీన పరచుకున్నారు. ఆ బస్తా 14 కిలోల బరువు ఉన్నది

రక్షణ చట్టం నిబంధనల కింద నిందితునిపై అభియోగం దాఖలు చేశారు అతనిని యీ నెల 25వ తేదీ వరకు పోలీసు కస్టడీలో ఉంచడానికి చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ నేడు ఉత్తర్వు చేశారు

బీహార్‌లో వరదలకు ఫరక్కాబరాజ్ కారణం కాదు

లోక్‌సభలో కె ఎల్ రావు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (పిటిఐ)

ఫరక్కాబరాజ్ మూలంగా బీహార్‌లో వరదలు సంభవించాయన్న ఆరోపణను నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో జరిగేవిస్-విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె ఎల్ రావు ఖండించారు

బీహార్‌లో వరదలు సంభవించిన కాలంలో నది ఎగువ ప్రాంతం. దిగువ ప్రాంతంలో నీటి మట్టంలో వ్యత్యాసం మూడు అంగుళాలు మాత్రమేనని డాక్టర్ రావు పేర్కొన్నారు

నది ఎగువ ప్రాంతంలో పాకెట్లు నిర్మాణంపై ఫరక్కాబరాజ్ హెచ్చరించడానికి ఆటంకమేమీ ఉండదని మరో ప్రశ్నకుసమాధానమిస్తూ మంత్రి చెప్పారు

వరంగల్‌లో భారీ పరిశ్రమ స్థాపనావకాశం

మంత్రి హయగ్రీవాచారి ప్రకటన

వరంగల్ ఏప్రిల్ 11 (పిటిఐ)

పరిశ్రమరంగంలో ఒక పెద్ద పరిశ్రమను వరంగల్‌లో స్థాపించ నున్నట్టు పంచాయతీ రాజ్ మంత్రి శ్రీ హయగ్రీవాచారి నేడిక్కడ అన్నారు

పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా నగరాభివృద్ధికి తోడ్పడవలసిందని నవయుగ ఫైనాన్షియల్ కార్పొరేషన్ వారు చేసిన సన్నాహానికి సమాధానం చెప్తూ ఆయన సభలో మాట్లాడారు

పాక్ జాతీయ అసెంబ్లీ సమావేశానికి సన్నాహాలు పూర్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

ఈనెల 14 నుండి ఇస్లామాబాద్‌లో మూడు రోజులపాటు జాతీయ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తయినట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది ఈ సమావేశం స్టేట్ బ్యాంక్ కాన్ఫరెన్స్ హాలులో జరుగుతుంది

సుమారు 30 మంది జాతీయ అసెంబ్లీ సభ్యులునిన్నటికిఇస్లామాబాద్ చేరుకున్నారు

విద్యుదుత్పాదన రెట్టింపుచేసే పథకం

15వ పంచవర్ష ప్రణాళికా లక్ష్యంగా నిర్ణయం

న్యూఢిల్లీ ఏప్రిల్ 11 (పిటిఐ)

దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదనను రెట్టింపు అంటే మొత్తం ఉత్పాదనాపాటవం నాలుగు కోట్ల కిలోవాట్లకు పెంపాలని 15వ పంచవర్ష ప్రణాళిక లక్ష్యంగా నిర్ణయించారు

లోక్‌సభలో నేడు జరిగేచర్చలో విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె ఎల్ రావు ఈ విషయం తెలిపారు. తమ మంత్రిత్వశాఖ పద్దులపై చర్చకు సమాధానం చెప్తూ ఆయన పెంపిదంగా అన్నారు

15వ ప్రణాళిక కాలంలో దేశంజరిగేవిద్యుచ్ఛక్తి రంగంలో మహా తరాలాభివృద్ధి సాధించాలని ఆయన అన్నారు అదనంగా మరి 2 కోట్ల ఎకరాలకు నీటి సదుపాయం కల్పించాలని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ రాజ్యాంగ రచనకు 34 మంది సభ్యులతో కమిటీ

ఢాకా ఏప్రిల్ 11 (పిటిఐ)

బంగ్లాదేశ్ రాజ్యాంగం ముసాయిదా రచనకు 34 మంది సభ్యులతోకూడిన కమిటిని నియమించిన తర్వాత రాజ్యాంగ పరిషత్తు నేడు నిరవధికంగా వాయిదాపడింది

న్యాయశాఖ మంత్రి డాక్టర్ కమాల్ హుస్సేన్ అధ్యక్షతన ఏర్పాటైన ఈకమిటి జూన్ పదవ తేదీనాటికి ముసాయిదా ఓట్లు నిర్ధారించేసి సభకు సమర్పిస్తుంది

ఈ కమిటీలో అవామీలీగ్ సీనియర్ సభ్యులు. మంత్రివర్గ సభ్యులు అయిన సయ్యద్ నజ్రుల్ ఇస్లామ్ తాజుద్దీన్ అహమద్ ఖందకార్ ముష్తాక్ అహమద్, కమ్రుద్దుజామా కూడా ఉన్నారు

సోషలిజం, సెక్యులరిజం, సమాజస్వామ్య జాతీయతావాద అనే నాలుగు ప్రధానలక్ష్యాలు ఆధారంగా రాజ్యాంగరచన జరుగుతుందని కమిటిని ఏర్పాటుచేసిన న్యాయ శాఖమంత్రి డాక్టర్ హుస్సేన్ అన్నారు

నేషనల్ అవామీపార్టి ఏకైక సభ్యుడు సూర్జిత్ సేన్‌గుప్త కూడా ఈ కమిటీలో ఉన్నారు

సభ్యుల హక్కులు, వైద్య గృహనదు పాయల ఏర్పాటు విషయంలో మరిరెండు కమిటీలను నియమించారు

సోషలిస్టు పార్టీకి గౌరె మురహరి రాజీనామా

న్యూఢిల్లి ఏప్రిల్ 11(పిటిఐ)

రాజ్యసభ డిప్యూటి చైర్మన్ పదవికి నామినేషన్ దాఖలుచేసిన శ్రీ గౌరె మురహరి ఇకముందు ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థిగా వ్యవహరించదల చినట్టు నేడిక్కడ చెప్పారు.

ఇప్పటివరకు శ్రీ మురహరి సోషలిస్టు పార్టీ సభ్యుడు

పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరించి ఆయన ఈ నిర్ణయం గైకొన్నట్టు చెప్పారు

డిప్యూటి చైర్మన్ పదవికి తనపేరును వతిపాదించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

లావోస్‌లో పందగ్రామాలను సర్వనాశనం చేసిన అమెరికా పైలట్ల అమానుష చర్యలు

వాషింగ్టన్ ఏప్రిల్ 11 (టాస్)

లావోస్‌లోని పంద గ్రామాలపై అమెరికా యుద్ధ విమానాలు బాంబుల వర్షం కురిపించి, ఆ గ్రామాలను సర్వనాశనం చేసి అనేక మందిని చంపినట్టు సుప్రసిద్ధి అమెరికన్ జర్నలిస్టు జాన్ ఆండర్సన్ వాషింగ్టన్ పోస్టు పత్రికలో వ్రాసారు.

అమెరికా సైనికాధికారులుబాంబు దాడులకు ఉత్తర్వులిచ్చేటప్పుడు యీ అమానుష చర్యలను గూర్చి పూర్తిగా తెలుసునని ఆయన ఆరోపించారు

అమెరికా పైలట్లు ఎంత అమానుషంగా ప్రవర్తిస్తున్నారో చెప్పడానికై ఒక అసువతిపై జరిపిన దాడులను ఆయన వర్ణించారు. మొదట షిపణులను ఉపయోగించారు. తరువాత బాంబులను వదిలారు జార్ పైదానంలో ఒక గ్రామంపై అమెరికా విమానాలు దాడిచేసిన తరువాత ఒక కుర్రవాడు పాకుతూండటం చూసిన పైలట్లు అతనిపై ఒక బాంబు వదిలారు అది ఆ కుర్రవాని కాలును చీల్చివేసినది ఆ తరువాత దొల్లిగింతలు పెట్టాడు మరి రెండు విమానాలు బాంబుల దాడులకు ఉపక్రమించి ఆ కుర్రవానిలో శాశ్వతంగా కదలిక లేకుండా చేసాయి. వానిని ఎంతో గర్వకారణంగా అమెరికన్ పైలట్లు చెప్పుకున్నారు

కమాండర్లకు యీ అకృత్యాలన్నీ తెలుసు జర్నలిస్టులకు చెప్పేటప్పుడు వారు యీ గ్రామాల ఫొటోలు చూపించారు వివరాలు అసలే చెప్పారు కనీసం యీ దాడులను గూర్చి ప్రస్తావనకూడాచేయక జర్నలిస్టులే వాటిని గూర్చి తెలుసుకుని అడిగితే లేదని మొండిగా సమాధానం చెబుతారని ఆండర్‌సన్ వ్రాసారు

ఈ దాడులకు అమానుష చర్యలకు సంబంధించిన వివరాలను గూర్చి అమెరికా సార్జెంట్ ఒకరు తనకు చెప్

పంచాంగం

బుధవారం, ఏప్రిల్ 12

వ్యస్తి శ్రీ శాంతివర్మన వరిధావినామ సంవత్సర ఫ్రీత కృష్ణ తృతీయా ఉదయం గం. 9-28 నిం॥ వరకు, తదుపరి చతుర్థి రాత్రి (తెల్లవారు జామున గం 5-50 నిం॥ వరకు. తర్వాత అమావాస్య పూర్వార్థం ఉదయం గం 6-54 నిం॥ వరకు తర్వాత ఉత్తరార్థం రాత్రి (తెల్లవారుజామున) గం॥ 4-11 నిం॥ వరకు వర్జ్యం మధ్యాహ్నం 3-25 నిం॥ నుండి గం. 4-50 నిం॥ వరకు.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ ప్రయాణములు, ఉద్యోగ ప్రయత్నములకూ, స్టేట్యులేషన్‌కూ క్రిడారంగ సంబంధ విషయములకూ, గృహ వసతి యత్నములు కూర్చుటకూ, బంధుమిత్రుల నుండి సహకారపేక్షకూ శుభము

మధ్యాహ్న సాయంకాలములు ఏకోత్తర ప్రయత్నములకూ శుభమగాదు వ్యాపార సంబంధ విషయములూ, సంగీత, నాట్య కళల చిత్రరంగ సంబంధ విషయములు ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములూ, స్టేట్యులేషన్‌కూ, వ్యాపారంగ వస్తువులు శుభ వతితములనియభావము.

వ్యాపార రంగము:- వెండి బంగారములు పాత్రలు, స్థిర యథాతథముగా నుండును. మానెలు, మానెగింజలు ధర తగ్గును వస్త్ర, జనవరా ధర హెచ్చును

ఆంధ్రభూమి

బుధవారం, 12 ఏప్రిల్ 1972

పరీక్షలో బయల్పడిన సత్యాలు—(2)

ఇరుగురిలో ఒక అభ్యర్థి ఓటమి కేవలం కాంగ్రెస్ పార్టీ అంతరంగిక వ్యవహారంగా భావిస్తే, సంఘటనకు అవసరాన్ని మించిన ప్రాముఖ్యాన్ని ఆపాదించడం తగదు:- ప్రభుత్వ వ్యవస్థకూ, పరిపాలనా రంగానికీ సంబంధించిన సమస్య కానప్పుడు పార్టీ "గృహకలహాలు" ప్రజలకు అనవసరమంటారు కొందరు పరిశీలకులు:- వనలేని వాదమది:- ఒక ఎన్నికా, అందులో ఒక అభ్యర్థి ఓటమీ,—విషయం అంతేననుకుంటే తేలికగా తీసుకోవచ్చును:- కాని, సంఘటనద్వారా రుజువైన అంశం ఉపేక్షించడానికి ఎంత మాత్రమూ వీలు లేనిది:- ప్రజలిచ్చిన తీర్పుద్వారా అధికారాన్ని స్వీకరించి, ప్రభుత్వాన్ని నడిపిస్తున్న పార్టీలో క్రమశిక్షణా, ఐకమత్యమూ, రెండూ లేవనీ, తెరవెనుక భీకరమైన ముఠా తగాయిదాలు కొనసాగుతున్నాయనీ, రుజువైంది:- ప్రజలు ఆందోళన పడాలిగానీ, ఉపేక్షిస్తే ఎలా?

ముఠాలు ఎన్ని ఉన్నాయో మనకు అనవసరం:- వారి కలహ కారణాలతో, గృహచ్ఛిద్రాలతో మనకు ప్రమేయం లేదు:- కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఏ ఉద్దేశంతో గెలిపించారు?- పార్టీ ఎలా ప్రవర్తిస్తుందని ఆశించారు?

కాంగ్రెస్ పార్టీవారు [1] క్రమశిక్షణతో మెలగుతారనీ, [2] వారందరూ కలిసి ఐకమత్యంగా మెసలి, ప్రజలలో ఐకమత్యాన్ని పెంపొందిస్తారనీ, ఏవేవో ఘనకార్యాలు సాధిస్తారనీ, కాంగ్రెస్ప్రజలు కొండంత ఆశతో కాంగ్రెస్‌ను గెలిపించారు.

ప్రజల విశ్వాసాన్ని భగ్నం చేయడం అవినీతికాదా?

క్రమశిక్షణా, ఐకమత్యమూ, రెండింటికీ తిలోదకాలిచ్చిన పార్టీ యివాళ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నదంటే ప్రజలకు ఆందోళన కలగదా?- భయం వెయ్యదా?- చికాకురాదా?

తప్పిదం ఏ ముఠావారిది,- అనే గుణదోష విచారణ బాధ్యత ప్రజలది కాదు:- ఆ గొడవేదో వాళ్ళలో వాళ్ళే తేల్చుకునీ, ప్రవర్తన మార్చుకోవాలి

వోటింగ్ ఫలితం తెలిసిన వెంటనే శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్‌గారు పద్నాలుగు మంది ప్రముఖ నాయకులను పార్టీనుండి సస్పెండ్ చేశారు:- ఢిల్లీ అగ్రనాయకత్వాన్ని సంప్రదించిన తరువాతనే చర్య తీసుకున్నారని మనం సహజంగా ఊహిస్తాము:- శ్రీ ఇస్మాయిల్ ప్రకటనలో యీ అంశాన్ని ప్రస్తావించలేదు:- మూక ఉమ్మడిగా యిందర్ని సస్పెండ్ చేయడాన్ని అగ్ర నాయకులు ముందుగా ఆమోదించారా?- మెరుపుదాడి జరపదంతంటె, కొంచెం నిదానిస్తే బాగుండేది:- పి. సి. సి. కార్యవర్గ సమావేశాన్ని వచ్చే 19వ తేదీన ఏర్పాటు చేశారు:- అంతవరకూ నిరీక్షిస్తే అదనంగా వచ్చే నష్టమూ లేదు.తక్షణం సస్పెండ్ చేసినందువలన జరిగే లాభమూ ఉండదు:- బహుశా, యిలాంటి అధికార ప్రదర్శన ఒక రకమైన ప్రదారానికి వనికివస్తుందేమో:- ఐతే, ఉత్రోషాలూ, శత్రుత్వాలూ, మరింత పెరుగుతాయి.

పార్టీలో క్రమశిక్షణా రాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్న వారితో రాజీ అనవసరం:- శస్త్ర చికిత్స విధిగా జరగవలసిందే:- నిన్న అధికారంలో ఉన్నవారు, పార్టీలోఉన్నవారందరూ మారు మాటాడకుండా తమతో సహకరించాలని శాసించారు:- వ్యతిరేకించినవారిని క్షమించలేదు:- ఆనాడు అందరినుండీ ఏది ఆశించారో, నలిగ్గా దాన్నే తమనుండి నేడు అధికారంలో ఉన్న పక్షంవారు ఆశించడం పూర్తిగా సక్రమం:- పార్టీ వట్ల ఏమాత్రం గౌరవాభిమానాలున్నా, ప్రముఖులందరూ నేటి నాయకత్వాన్ని నిండుగా సమర్థించి తీరాలి:- ఇవాళ తమ ముఠాకు అధికారం లేదు కాబట్టి, పార్టీ మనుగడకే ఎసరు పెడతారా?- అంతకంటె శోచనీయ ప్రవర్తన ఉండదు:-

ఇవాళ అధికారంలో ఉన్న పక్షానికి సైతం అదే నైతిక సూత్రం వర్తిస్తుంది:- వారూ, వీరూ, కేవలం తమతమ ముఠా ప్రయోజనాలకోసమే కృషి చేస్తూంటే, మొత్తం పార్టీ అపహాస్యం పాలవుతుంది:- ప్రజలందరూ ఎన్ని వోట్లిచ్చినా ఏంప్రయోజనం:- ప్రధాని శ్రీమతి గాంధీగారు అహర్నిశలూ ఎంత శ్రమించినా దృఢ సంకల్పంతో ఎంతముందుకు సాగినా ఏంలాభం?

రాష్ట్రంలోని హ్యూడల్ పెత్తందార్లు యికనైనా ఒక ప్రాథమిక సత్యాన్ని గ్రహిస్తే వారికే మంచిది:- జాతి ఉద్యమంధితితో పాటు రాష్ట్రప్రజలు సైతం మేల్కొన్నారు: సుబేదార్ హయాం అంతరించింది:- కాల ప్రవాహానికి ఎదురీది లాభంలేదు:- పాతిక సంవత్సరాలపాటు అవిచ్ఛిన్నంగా రాజ్యమేలారు:- తమ స్వప్రయోజనాలు మినహా మరొక ధ్యాస లేకుండా యథేచ్ఛగా విహరించారు:- ఇది మన దేశమనీ, కోటాది దరిద్ర నారాయణులు శతాబ్దాలనుండి దోపిడికి గురి అవుతున్నారనీ, వారిని ఉన్నతికి తీసుకురావడం తమ విధియనీ, మరిచిపోయి, దేశాన్ని తమ స్వకీయ జమీందారీవలె భావించి పరిపాలించారు.

ఎట్టకేలకు విధి కరుణించింది:- శ్రీమతి ఇందిరాగాంధీవంటి లోకోత్తర నాయకురాల్ని దేశానికి, ప్రజలకూ, ప్రసాదించింది:- యీ శతాబ్దం ఆరంభంనుండి నేటి వరకూ అటువంటి మహావ్యక్తి నాయకత్వం దేశానికి లభించలేదు:- మొత్తం దేశాన్ని ఆమె మేల్కొలిపారు:- ఎన్నెన్ని అవరోధాల నెదుర్కొన్నారామె:- సుబేదార్లందరూ ఒక్కుమ్మడిగా తిరుగుబాటు చేశారు:- పాతాళహోమాలు ప్రారంభించారు:- శ్రీమతి గాంధీగారు చలించలేదు:- ఏకాకిగా నిలబడి ప్రతిఘటించారు:- ప్రజల కళ్లు తెరిపించారు:- కాంగ్రెస్ వేరుచెప్పి విశృంఖలంగా రాజ్యమేలిన మహామహుల నందరినీ చివరకు రాజకీయ అరణ్యవాసానికి తరలించగలిగారు శ్రీమతి గాంధీ:- కామరాజులు, అతుల్యఘోష్‌లు, ఎస్ కె పాటిళ్ళు, మొరార్జీ దేశాయ్‌లు, అతిరథ మహారథులందరూ ఎందుకోడిపోయారు:- వారందరూ భ్రంశకార్య తత్పరులు:- అదొక్కటే కారణం:- శ్రీమతి గాంధీగారు ప్రజల పక్షాన నిలబడి, ధర్మంకోసం, న్యాయంకోసం, మానవత్వంకోసం పోరాడారు:- అందుకే గెలిచారు.

శ్రీమతి గాంధీగారికి దురుద్దేశాలనూ, అధికార వ్యామోహాన్నీ, అంటగడుతూ దుష్ప్రచారంచేసే లాభంలేదు:-అవును,శ్రీమతి గాంధీగారికి అధికారం కావాలి:-బోలెడంత అధికారం కావాలి:-తప్పేముంది?-ఏం?-యీ హ్యూడల్ పెత్తందార్లకు అధికారందేనికి?-పాతిక సంవత్సరాల నుండి అధికారంకోసం అహర్నిశలూ ఎందుకు కృషి చేశారు?-దొరికిన అధికారాన్ని పాతిక సంవత్సరాలనుండి భద్రంగా పట్టుపట్టి ఎందుకు సంరక్షించుకున్నారు?-శ్రీమతి ఇందిరాగాంధీగారి అధికారవ్యామోహాన్ని విమర్శించే అర్హత నైతికముగా వీరికి అణుమాత్రమూలేదు:-హ్యూడల్ పెత్తందార్లు తమవచ్చి స్వార్థంకోసం అధికారాన్ని దుర్వినియోగం చేసి, ప్రజల్ని దేశాన్నీ విస్మరించారు:- శ్రీమతి గాంధీగారు మొత్తం దేశానికీ, జాతికీ, పునర్జన్మనియిచ్చారు:- వ్యత్యాసం లేదా?-అధికారాన్ని కోరుకోవడం ఆక్షేపణీయం కాదు:-లభించిన అధికారంతో సాధించినదేమిటనేదిముఖ్యం:-దేశంలో సాంఘిక ఆర్థిక రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారు శ్రీమతి గాంధీ:-అంతర్జాతీయరంగంలో పూర్తిగా అవఖ్యాతిపాలైన దేశానికి మహోన్నత గౌరవాన్నీ, కీర్తిప్రతిష్ఠలనూ తిరిగి సమకూర్చారు:-అగరాజ్యాలనుసైతం, "మా జోలికివస్తే జాగ్రత్త!"- అని ఆచరణద్వారా హెచ్చరించారు:-ఆమె ఒకలంక దేశాభిమానాన్నీ ధైర్యసాహసాలనూ, త్యాగనిరతినీ, తలుసుకుని కృతజ్ఞతతర్పించి, ఆమె నాయకత్వాన్ని శిరసావహించడానికి బడులు అభాండాలువేసి, ఆమె నియంతవలె వ్యవహరిస్తున్నారనివిమర్శించేవారిని ఏమనాలి?- ఆమె నిజంగా నియంతవలె ప్రవర్తిస్తే, యీ హ్యూడల్ పెత్తందార్లందరూ ఎక్కడుండేవారు?-యిలాంటి అభ్యుదయనిరోధకులు నిజానికి ఆమెను వ్యతిరేకించడంద్వారా ప్రజాశ్రేయస్సునువ్యతిరేకిస్తున్నారు:- అందువల్ల తప్పకుండా ఓడిపోతారు.

ముఠాతగాయిదాలను అరికట్టాలా అక్కర్లేదా?-కఠినంగా ప్రవర్తిస్తేగాని పెత్తందార్లను దారికి తీసుకురావడం అసాధ్యంగా పరిణమించింది:-శ్రీమతి గాంధీగారు ఎంతప్రయత్నించినా,రాష్ట్రస్థాయిలో ముఠాతత్వం సమసిపోలేదు:-క్రమశిక్షణతో మెలగవలసిన వారు పార్టీలో ఐకమత్యానికి ఎసరుపెడుతూ, మూలధ్యేయాలను అవతల పారేసి, ప్రజావ్యతిరేకులుగా ప్రవర్తిస్తున్నారు:-అందరికీ పదవులు కావాలి:-అధికారం కావాలి:-దేనికి?-తమ స్వార్థం కోసం:-సంకుచిత ప్రేరణలను ప్రోత్సహించడం కోసం:-కొందరు ద్విపాత్రాభినయం చేస్తున్నారు:-శ్రీమతి గాంధీగారు ఎంత శ్రమపడుతున్నా, ఆమె శ్రమ వృథా అవుతున్నది:-ప్రజలలో నిరాశ పెరుగుతున్నది:- రాష్ట్రస్థాయి నాయకులను దారికి తీసుకురావడం ఎలాగ?

టూరిస్టు కేంద్రంగా కుతుబ్ షాహీసమాధులు

పురావస్తుశాఖ యత్నాలకు మంత్రి శ్యామరావు ప్రశంస

హైదరాబాద్ ఏప్రిల్ 11 (పి టి ఐ)

గోల్కొండలోని కుతుబ్‌షాహి సమాధుల ప్రాంతాన్ని ఆకర్షణీయమైన టూరిస్టు కేంద్రంగా రూపొందించేందుకు పురావస్తు శాఖ చేస్తున్న యత్నాలను సాంస్కృతిక శాఖామంత్రి శ్రీ ఎన్. శ్యామరావు ప్రశంసించారు

ఈ చోటును ఆయన నేడు సందర్శించారు.

ఈ సమాధులు, బాటిచుట్టుపట్ల తోటల విధి దీకరణ గురించికూడా మంత్రి అధికారులతో చర్చించారు

వామపక్ష వైఖరిని సుదృఢపరచేందుకు త్వరలో ఉద్యమం

సి. పి. ఐ. సంకల్పం

న్యూఢిల్లీ ఏప్రిల్ 11 (యు.పి.ఐ.)

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలలో కన్పించిన వామపక్ష వైఖరిని సుదృఢ పరచేందుకు త్వరలోనే జాతీయ స్థాయిలో ఉద్యమం నిర్వహించాలని మితవాద కమ్యూనిస్టుపార్టీ భావిస్తోంది

ఈ ఉద్యమానికి సంబంధించి ప్రధాన కార్యదర్శి శ్రీ సి రాజేశ్వరరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని పార్టీ కేంద్ర కమిటీ ప్రస్తుతం చర్చిస్తోంది

విదేశ మారకద్రవ్యం చట్టంలోని లోపాలు త్వరలో సవరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 11 (పి టి ఐ)

విదేశ మారకద్రవ్యం చట్టంలోకల లోపాలను సరిదిద్దడానికి సమగ్రమైన సవరణ బిల్లును ప్రతిపాదించడానికి భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేడు రాజ్యసభలో ఆర్థికశాఖ సహాయమంత్రి కె ఆర్ గణేశ్ తెలిపారు

సుందరమణివేల్ వేసిన ఒకప్రశ్నకు సమాధానమిస్తూ విదేశాలలోని భారతీయులు అనధికారికమైన పద్ధతులద్వారా విదేశ మారకద్రవ్యాన్ని పంపుతున్నట్టు ప్రభుత్వదృష్టికి వచ్చినదని, విదేశ మారకద్రవ్యం చట్టంలోని ప్రస్తుత నిబంధనలను అనుసరించి ఆ విధంగా విదేశ మారకద్రవ్యాన్ని పంపించేవారిపై ఎటువంటి తీసుకొనడానికి వీలులేదని, అరబ్బును ఇక్కడ తీసుకొనే వారిపై మాత్రం అవకాశమున్న సందర్భాలలో చర్య తీసుకుంటున్నామని ఆర్థికశాఖ సహాయమంత్రి వివరించారు

విదేశ మారకద్రవ్యాన్ని బాటుమాటు పద్ధతులద్వారా తీసుకొని రావడాన్ని నిరోధించడానికై తగు సిఫారసులు చేయడానికి ఒక కమిటీని వేశామని అడిగినప్పుడు సిఫారసులను పరిశీలించినదని శ్రీ గణేశ్ తెలిపారు

మెట్‌పల్లి సమితిలో హరిజన కాలనీల నిర్మాణం

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్ ఏప్రిల్ 11

సాంఘిక సంక్షేమ కార్యక్రమాల కింద మెట్‌పల్లి పంచాయతి సమితిలోని 51 హరిజన కుటుంబాలకు ఇటీవల ప్రత్యేక నౌకర్యాలు కలుగచేసారు

ఒక్కొక్కరికి 750 రూపాయలవంతున గృహ నిర్మాణానికి సుమారు 300 రూపాయల విలువైన పాడి పశువుల సరఫరా 600 రూపాయల కరీదైన వ్యవసాయపు ఎద్దులు, మొదలైనవి మొత్తం 2వ 500 రూపాయల విలువైన సౌకర్యాలను సమితిలోని హరిజనులకు 16 శాతం సాధారణ నిధులనుండి అందచేసారు ఇవేకాక సమితి పరిధిలోని హరిజన కాలనీలో 8,000 రూపాయల వ్యయంతో మంచినీటి బావుల త్రవ్వకం, మంచినీటి బావులకు మరమ్మత్తులకు కేటాయించారు

మెట్‌పల్లి, కోరట, పేంచేడు, గుమ్మలాపురం గ్రామాలలో జిల్లా షెడ్యూలుకులాలు తెగల గృహనిర్మాణ సంఘం ఆధ్వర్యాన గృహనిర్మాణ కార్యక్రమం అమలుపరుస్తున్నారు. ఈనెల ఆఖరులోగా గృహనిర్మాణము పూర్తిఅవుతుంది

'కనకపుష్యరాగం' నాటకప్రదర్శనవాయిదా

హైదరాబాద్, ఏప్రిల్ 11

ఈ నెల 13వ తేదీన రవీంద్రభారతిలో రసమయి సాంస్కృతిక సంస్థవారు ఏర్పరించవలసిన "కనకపుష్యరాగం" నాటికను మే 1వ తేదీకి వాయిదా వేసినట్టు రసమయి కార్యదర్శి వకిలించారు

ముఖ్యమంత్రి ప్రభృతులకు 'జలదృశ్యం'లో సన్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 11

ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు తెలంగాణా ప్రాంతీయ సంహార్యకుడు శ్రీ కె రామచంద్రారెడ్డి, డిప్యూటీస్పీకర్ శ్రీ సి జగన్నాథరావు, కొంతమంది మంత్రులు, శాసనసభ్యులు మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఆర్ కె బేడే తదితరులు రాష్ట్ర వెనుకబడిన తరగతుల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొండాలక్ష్మణ తన నివాసగృహం 'జలదృశ్యం'లో ఇచ్చిన విందు సందర్భంగా సన్మానం జరిపారు

వివిధ వెనుకబడిన తరగతుల సంఘాలకు చెందిన నాయకులు విందుకి హాజరయ్యారు.

సికింద్రాబాద్‌లో నీటి సరఫరాకు అదనపు లారీల ఆవశ్యకత

(ఆంధ్రభూమి వితరిణి)

సికింద్రాబాద్, ఏప్రిల్ 11

సికింద్రాబాద్‌లో మంచినీటి సరఫరా మెరుగుదల కోసమే నగర మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ విభాగంవారు తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు అయితే ఈ విషయంలో అదనంగా పరికరాన్ని లారీలు అవసరమై ఉన్నాయి:

సికింద్రాబాద్ విభాగం అడిషనల్ కమిషనర్ శ్రీ శంకరిరావు దేశాయి, అసిస్టెంట్ ఇంజనీరు, వివిధప్రదేశాలలోపర్యటించి మంచినీటి సరఫరా కార్యక్రమాలను తనిఖీ చేసారు

సమీకృత పాల సరఫరా పథకం సిబ్బంది సంఘం

సికింద్రాబాద్ ఏప్రిల్ 11

ఐ ఎన్ టి యు. సి కి అనుబంధంగా ఉన్న లాలాపేటలోని సమీకృత పాల సరఫరా పథకం ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికయినారు

హోర్డుమెంటు సభ్యుడు శ్రీ జి వెంకటస్వామి (అధ్యక్షుడు), జి యోగులు ఎన్. పాండు ఎస్ ఆర్ వెంకటేశ్ (ఉపాధ్యక్షులు) ఎ బాసిత్‌ఖాన్ (ప్రధాన కార్యదర్శి) బి. నర్సయ్య (సంయుక్త కార్యదర్శి) ఎల్ యాదగిరి, కె బాలయ్య నరేందర్ సుందర్‌రాజ్ బి యాదయ్య, మహమ్మద్ జౌహరా (ఆఫీసింగ్ కార్యదర్శులు) వి. హెచ్. గోపాలకృష్ణ (కోశాధికారి) కె సత్యనారాయణ, కె అనంతరావు, బి పాండు, వెంకటరెడ్డి, సి. పద్మారావు (ఆఫీస్ బేరర్లు).

పాకిస్తాన్‌లోని బెంగాలీల తరలింపునకు సమితి తోడ్పాటుకై తిరిగి విజ్ఞప్తి

ఢాకా, ఏప్రిల్ 11 (ఇ ఎన్. ఎ)

పాకిస్తాన్‌లో ఉన్న బెంగాలీలు సత్వరంగా స్వదేశం చేరుకునేటు తోడ్పడాలని బంగాదేశ్ విదేశాంగమంత్రి అబ్దుస్సమద్ ఆజాద్ ఐక్యరాజ్యసమితికి తిరిగి విజ్ఞప్తి చేశారు.

బంగ్లాదేశ్‌లో సమితి సహాయ కార్యక్రమాల బృందం నాయకుడు జాన్‌కెలీ నేటి ఉదయం తనను కలసుకున్నప్పుడు ఆజాద్ పైవిధంగా కోరారు

విదేశాంగమంత్రి పాకిస్తాన్‌లో ఉన్న బెంగాలీల దుస్థితిని సమితి ప్రతినిధిదృష్టికి కానివచ్చి, వేల సంఖ్యలో బెంగాలీలు చిత్రహింసలకుగురిఅవుతుంటే సమితి నిర్లిప్తంగా ఉండటానికి ఆశ్చర్యం వెలిబుచ్చారు

దురదృష్టవంతులైన ఆ ప్రజల విషయంలో ఐక్యరాజ్యసమితికి కొన్ని బాధ్యత ఉన్నదనీ, సమితి జోక్యం చేసుకోవడం యిప్పటికే జాప్యతితమైనదని ఆజాద్ పేర్కొన్నారు

ఐ. టి. ఐ. తెలంగాణా ఎన్. జి. వి. ఉ. సంఘం

సికింద్రాబాద్, ఏప్రిల్ 11

మల్లేపల్లి ఇండస్ట్రియల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌లోని ఆలంగాణానాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు

శ్రీయుతులు రామదాస్ (అధ్యక్షుడు) అజిత్‌సింగ్ (ఉపాధ్యక్షుడు) జి లక్ష్మారెడ్డి (కార్యదర్శి) ఎం ఎ జకూర్ (సంయుక్త కార్యదర్శి) ఎస్ ఎం. ఎం రెడ్డి (కోశాధికారి) ఎ ఆబ్రాహం, తజుల్ హుసేన్, అర్ సుదర్శన్ ఎస్. ఎం నజీర్, వహీదుద్దీన్ పి డి పాని ఎం. ఎ షేర్, జగన్‌బాబు (సభ్యులు)

ముఖ్యమంత్రి పర్యటన

నిజామాబాద్ ఏప్రిల్ 11

ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు ఈ నెల 14 నుండి జరిగే ఆసియా యూత్ ఫుట్‌బాల్ టోర్నమెంట్స్‌లో పాల్గొనే భారత జూనియర్ ఫుట్‌బాల్ జట్టు రెప్పు ఉదయం ఇక్కడి నుండి విమానంలో బయలుదేరి వెళుతుంది

సయ్యద్ షహీద్ వసీం నాయకత్వం వహించే ఈజట్టులో 18 మంది క్రీడాకారులు

జవాన్ల సంక్షేమంకోసం ఆంధ్ర ప్రదేశ్ పంజాబీసభ సేకరించిన 13 వేల రూపాయలవిలువ గల నర్దార్ రఘుబీర్ సింగ్, ఏరియా కమాండర్ బ్రిగేడియర్ జాతంద్రప్రసాద్‌కు సమర్పించిన దృశ్యం.

క్రీడాభూమి

రంజీట్రాఫీ సెమీఫైనల్స్:

హైదరాబాద్‌పై బెంగాల్ విజయం

కలకత్తా ఏప్రిల్ 11

(యు.ఎన్.ఐ.)

రంజీ ట్రాఫీ సెమీఫైనల్స్‌లో బెంగాల్ హైదరాబాద్‌ను 9 వికెట్ల తేడాతో ఓడించింది

ఫైనల్స్‌లో బెంగాల్ బొంబాయితో ఆడుతుంది

నిన్న సాయంత్రం ఆట ఆపివేసే సమయానికి తన రెండవ ఇన్నింగ్స్‌లో 3 వికెట్ నష్టానికి 54 పరుగులు చేసిన హైదరాబాద్ జట్టు నేడు 6 వికెట్ నష్టానికి 201 పరుగులు చేసి డిక్లేర్ చేసింది

విజయసాధనకు 14వ సిమిషాలలో 98 పరుగులు చేయవలసిఉన్న బెంగాల్ జట్టు ఆట సమయం ఇంకా 20నిముషాలు ఉండగానే ఒక వికెట్ నష్టానికి 93 పరుగులు చేసింది

బెంగాల్ రంజీట్రాఫీ ఫైనల్స్‌కు చేరుకోవడం ఇది ఎనిమిదవసారి అయితే బెంగాల్ ఈ ట్రాఫీని ఇంతవరకు ఒక్కసారి మాత్రమే గెల్చుకున్నది

హైదరాబాద్ రెండవ ఇన్నింగ్స్‌లో నేడు ఎంపోడి అద్భుతంగా బ్యాట్ చేశాడు. ఆతడు 102 పరుగులు చేసి అవుట్ కాలేదు ఇందులో 16బౌండరీలు ఉన్నాయి బెంగాల్ బౌలర్ ఎవరినీ కూడా ఇతడు లక్ష్యపెట్టలేదు

ఆరవ వికెట్‌కు పటౌడీ ఆబిద్‌అలీతో కలసి 130 నిముషాలలో 99 పరుగులు సాధించాడు ఆబిద్‌అలీ 69 పరుగులు చేసి అవుట్ కాలేడు

బెంగాల్ బౌలర్లలో చక్రవర్తి నాలుగు వికెట్లు సాధించారు

స్కోరు వివరాలు:

హైదరాబాద్ మొదటి ఇన్నింగ్స్: 188

బెంగాల్ మొదటి ఇన్నింగ్స్: 290

హైదరాబాద్ రెండవ ఇన్నింగ్స్: జయంతిలాల్ సి గోపాల్‌బోస్ బి చక్రవర్తి 29, అబ్బాస్ అలీబేగ్ ఎల్ బి దిద్యు బి చక్రవర్తి 0, సుల్తాన్ కలీం బి గుహ 1, అబ్దుల్‌హమీద్ సి జీజీబాయ్ బి, చక్రవర్తి 8 జైసింహా ఎల్ బి దిద్యు బి గుహ 12, పటౌడీ నవాబ్ నాటౌట్ 102, ముమ్తాజ్ సి జీజీ బాయ్ బి చక్రవర్తి 0 ఆబిద్‌అలీ నాటౌట్ 69, ఎక్స్‌ట్రాలు 2 మొత్తం 6 వికెట్లకు 201 పరుగులుచేసి డిక్లేర్

వికెట్ పతనం: 1-1, 2-12 3-27, 4-61 5-80 6-102 బౌలింగ్. గుహ 24-5-70-2 చక్రవర్తి 31-12-66-4, దిలీప్‌దోషి 19-2-7-0,

బెంగాల్ రెండవ ఇన్నింగ్స్: కళ్యాణ్ చౌదురి నాటౌట్ 42 గోపాల్‌బోస్ సి అబ్బాస్‌అలీబేగ్ బి అబ్దుల్‌హమీద్ 40 అంబర్‌రాయ్ నాటౌట్ 9, ఎక్స్‌ట్రాలు 7 మొత్తం ఒక వికెట్‌కు 98 పరుగులు

వికెట్ పతనం: 1-77

బౌలింగ్: ఆబిద్‌అలీ 4-0-17-0 గోవిందరాజ్ 4-1-0-20-0, అబ్దుల్‌హమీద్ 10-3-24-1 ఎ సంహా 4-0-18-0 నాసీర్‌మొహతా 10-5-8-0 ముమ్తాజ్ 4-1-11-0

ఆసియా యూత్ ఫుట్‌బాల్ పోటీలకు భారత జట్టు

బొంబాయి, ఏప్రిల్ 11 (యు ఎస్ ఐ)

బాంకాక్‌లో ఈనెల 14 నుండి జరిగే ఆసియా యూత్ ఫుట్ బాల్ టోర్నమెంట్స్‌లో పాల్గొనే భారత జూనియర్ ఫుట్‌బాల్ జట్టు రేపు ఉదయం ఇక్కడి నుండి విమానంలో బయలుదేరి వెళుతుంది

సయ్యద్ షహీద్ వసీం నాయకత్వం వహించే ఈజట్టులో 18 మంది క్రీడాకారులు

జనవాక్యం

దేవరయాంజాల బస్సుల జాప్యం

ఆర్యా!

సికింద్రాబాదునుండి దేవరయాంజాల మీదుగా దొంగలమర్రికి వచ్చే (నెం: 11) డామినిక్ ఏరియా బస్సులు దినదినము సరిత సమయానికి నడవక పోవడం వల్ల ప్రయాణికులకు వ్యాపార నిమిత్తమ నగరానికి వచ్చే రైతులకు, ఫ్యాక్టరీ ఉద్యోగులకు, ఆఫీసు సిబ్బంది మొదలగు వారికి ఇబ్బందిగానున్నది ఈ బస్సులు మార్గ మధ్యంలో చెడిపోయినటయితే వాటిని రిపేరు చేయడంవల్ల కూడా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు బస్సుల జాప్యం కారణంగా ఉద్యోగులు సెలవుపెట్టి పని దినములను నష్టపోవలసి వస్తున్నది

ఆర్ టి సి అధికారులు పైన పేర్కొన్న విషయంలో త్వరలో తగు దరఖాస్తులు ప్రయాణికుల ఇబ్బందులను తొలగించవలసినదిగా కోరుచున్నాము

యస్. నారాయణరెడ్డి
యస్. విఠల్‌రెడ్డి
వై. రామచంద్రారెడ్డి

దేవరయాంజాల

* * *

గుండాలకు బస్సు సౌకర్యానికై విజ్ఞప్తి

ఆర్యా

నల్లగొండజిల్లా రామన్నపేట తాలూకా మోతుకూరు బాకలోని గుండాల గ్రామంలోని వారు ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేయడానికి నాలుగు మైళ్ళ నడిచి వెళ్ళి బస్సు ప్రయాణం చేయవలసి వస్తున్నది. గుండాల గ్రామానికి పదిమైళ్ళ దూరంలోని అనంతరం వరకు హైదరాబాద్ నుండి ఆర్. టి సి వారు బస్సులు నడుపుతున్నారు

అనంతరం వరకు వచ్చే బస్సును గుండాల వరకు నడిపి ప్రయాణికుల ఇబ్బందిని తొలగించాలని ఆర్ టి సి. ఉన్నతాధికారులకు మనవి చేస్తున్నాము.

మైస బాలయ్య
మైస అంజయ్య

గుండాల

జగిత్యాల కళాశాలలో ఎకనమిక్స్ లెక్చరర్

ఆర్యా

కరీంనగర్‌జిల్లా జగిత్యాలలోని ఆర్ట్స్, సైన్సు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం తరగతులకు గత రెండు నెలలుగా ఎకనామిక్స్ నష్టపోతున్న అధ్యాపకుడు లేక విద్యార్థులకు ఇబ్బంది కలుగుతున్నది కళాశాల అంటికి ఒకే ఒక ఎకనమిక్స్ అధ్యాపకుడు ఉండుట వల్ల వారికి డిగ్రీతరగతులవారికి బోధించడానికే సమయం చాలడంలేదు

మరో ఎకనమిక్స్ అధ్యాపకుని నియమించాలని కోరుచున్నాము

బి శ్రీరాములు

జగిత్యాల

నిజామాబాద్ గంజ్ వద్ద ఓవర్ బ్రిడ్జికై విజ్ఞప్తి

ఆర్యా,

నిజామాబాద్ పట్టణం జనాభా సుమారు ఒక లక్ష ఎనిమిదివందలకు ఉంటుంది పట్టణం మధ్యలో ఉన్న రైల్వే గేటును రాత్రి పగలు రాకపోకల మీద ఆధారపడి మాటిమాటికి వేస్తూ తీస్తూ ఉంటారు రైల్వే గేటు సమీపములో పనుపు మిల్లులు, రైస్ మిల్లులు, జనతా మందిరం సినిమా థియేటర్ ఉండడం వలన ప్రజల రద్దీ ఎక్కువగా ఉంటుంది ఈ గేటు వేసిన కొన్ని నిమిషాలలోనే ఇరువైపుల లారీలు టాక్సీలు, రిక్షాలు, ఆటోలు సైకిళ్ళు నిలిచిపోతాయి ఈ గేటు తరచుగానే ఇరువైపుల వాహనాలు కిక్కిరిసి వెళ్ళడంలో ప్రమాదాలు జరుగుతున్నాయి, రైల్వే అధికారులు వెంటనే ఓవర్ బ్రిడ్జిని నిర్మించగలరని కోరుచున్నాము.

దొడ్డె కిషన్
లక్కవత్తి లక్ష్మన్
జె. వెంకట్‌రాములు

నిజామాబాద్

సుదర్శన్
ఎయిర్ కూలర్స్

నేడు రేపు
ఉదయం 11-30 గంటలకు
మొదటిసారి ఉదయం ఆటలు

"మరో ప్రపంచం"

(కొత్త విడుదల)
కా. ఏ. నాగేశ్వరరావు గుమ్మడి, సావిత్రి
జమున నూర్యకాంతం
స్త్రీలకు పత్యేక తరగతి రు 60 పైకలదు

నేడే చూడండి



అలంకార్
సికిందరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30 6-00, 9-30

నేడే చూడండి

భార్యాబిడ్డలు

బాలాజీ చిత్రమందిర్
హైదరాబాద్
రోజూ 2-30 6-00 9-30
అశోక్-మెదక్

14-4-72 శుక్రవారం
మ: 12-00కు విడుదల
వర్మ ఫిలిమ్స్
'బలిదాన్'
ఈస్మన్ కలర్

మనోజ్‌కుమార్ సైరాబాను, దిప్‌కుమార్, హీరాలాల్, బిందు
దర్శకత్వం రవిటాండన్
సంగీతం శంకర్ జైకిషన్
అశోక్ సైక్లైన్
ఆషా కల్పనా
శుక్ర, శని, ఆది 4 ఆటలు
12 30, 3-30, 6-30, 9-30
మనోహర్
రోజూ 4 ఆటలు
11-30, 2-30, 6-00, 9-30
అన్ని సినిమాల్లో అడ్వాన్సు బుకింగ్
ఉ 11-00 నుండి 1-00 గంటల వరకు
అశోక్ సైక్లైన్‌లో 13-4-72 గురువారంరాత్రి 9-30కు థారిటీ ప్రీమియర్‌షో
లిబర్టీ-నాందేడ్
పావన ఫిలిమ్స్ రిలీజ్

"ఫాసిస్ట్ శక్తుల ప్రతి ఘటనకు పోరాటం"

వామపక్షాలకు ఆర్ ఎస్ పి విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

అధికారపార్టీ "స్వీకరించిన" భయానక పరిస్థితిని ఫాసిస్ట్ శక్తులూ పతిఘటించి ఓడించే నిమిత్తం విస్తృత ప్రాతిపదికపై ప్రజా ఉద్యమ నిర్వహణకు సిద్ధమైన వామపక్ష ఎకాస్వామిక శక్తులు తక్షణమే పటిష్ఠం కావాలని రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది.

ఎమర్జెన్సీ విధాన నిర్ణయం బాయ్‌కాట్ చేయాలనేవామపక్ష సంఘటన నిరసించిన పార్టీ కేంద్ర కమిటీ ఆమోదించినది నాలుగురోజులుపాటు జరిగిన కమిటీ సమావేశాలు నిన్ననే ముగిసాయి.

ఎన్నికలలో జరిగిన అక్రమాలపై నిష్పక్షపాతమైన విచారణ జరిపించాలనే అభిప్రాయానికి మరింత ముఖ్యమైన ప్రజాస్వామిక సమస్యలపై పోరాటం సాగాలని పార్టీ కేంద్రకమిటీ నూటించినది

పాకిస్తాన్‌లో చిక్కుపడిన నలుగురు సివిలియన్లు ఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ ఏప్రిల్ 11 (పిటిఐ)

అన్యాన్యులైన పాక్ యుద్ధ ఖైదీలతో నిన్న మధ్యాహ్నం రావల్పిండి చేరుకున్న రెడ్ బాస్ విమానం, అన్యాయంగా ఉన్న ఒక భారత యుద్ధ ఖైదీ నలుగురు సివిలియన్లతో నిన్నరాత్రి ఢిల్లీకి తిరిగివచ్చినది

భారతదేశంలో ఉన్న పాక్ యుద్ధ ఖైదీలకు బారి బంధువులు పంపిన కొన్ని కానుకలనుకూడా యీ విమానం తీసుకువచ్చినది

కల్వకుర్తి సమితిలో అభివృద్ధి కార్యక్రమాలు

(ఆంధ్రభూమి విలేకరి)

అచ్చంపేట, ఏప్రిల్ 11

కల్వకుర్తి పంచాయతీ సమితి సిబ్బంది సమావేశం ఇటీవల బాక్ అభివృద్ధి అధికారి శ్రీ ఎమ్. ఎ ఖాసీ అధ్యక్షతన జరిగింది గత సంవత్సరం సమితి పాంతంలోని అభివృద్ధి కార్యక్రమాలకు బిడివో నమీక్షించారు వ్యయపర్చకుండా మిగిలి ఉన్న లక్షరూపాయల మొత్తాన్ని సద్వినియోగ పర్చినట్లు ఈజినీరింగ్ సూపర్‌వైజరు తెలియచేసారు

సమితి పాంతంలో ఐ ఎమ్. ఎస్. రుణాలు వసూలు చేయడానికై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా విస్తరణాధికారులకు బిడివో శ్రీ ఎమ్ ఎ ఖాన్ ఆదేశించారు

Prabhat
నేడు, రేపు
ఉదయం 11-30 ఆట
పెళ్ళి సంబంధం
వాణిశ్రీ, కృష్ణ, విజయ నిర్మల, నాగభూషణం, అల్లు రామలింగయ్య

అప్సర-లాల్‌దర్వాజ
నేడు, రేపు
ఉదయం 11-30 గంటలకు
మహామంత్రి తిమ్మరుసు
ఎన్ టి రామారావు, విజయలక్ష్మి
దేవిక గుమ్మడి, ప్రభాకర్‌రెడ్డి
ఎన్ వరలక్ష్మి

సాగర్-హైదరాబాద్
నేడు రేపు
ఉదయం 11-00 గంటకు
మర్మయోగి
తా: ఎన్. టి రామారావు కాంతారావు
కృష్ణకుమారి లీలావతి గుమ్మడి

బాలాజీ-మచిలీపట్నం
నేడు రేపు
ఉదయం 11-00 గం.
మొదటిసారి ఉదయం ఆటలు
'స్వర్గం'
(ఈస్మన్ కలర్)
తా శివాజీ గణేషన్ కె ఆర్ విజయ
రాజశ్రీ, విజయలలిత ముత్తురామన్, నగేష్

ఒరిస్సాలోని తొమ్మిది జిల్లాల్లో కరవుపరిస్థితి

కేంద్ర సహాయానికై అభ్యర్థన

భువనేశ్వర్, ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

ఒరిస్సాలోని 18 జిల్లాలలోనూ తొమ్మిది జిల్లాలకు తెందిన సుమారు కోటి మంది ప్రజలు దాదాపు కరువుపరిస్థితిలో చిక్కుకున్నారని ప్రభుత్వానికి అధికారికంగా సమాచారం అందినది

కటక్ పూరి, బాలేశ్వర్, మయూర్‌భంజ్ ధెంకనాల్ కాన్‌జార్ జిల్లాలలోగల సంపత్ రంపు తుపాను చరదలచిన సంబల్‌పూర్ బోలాంగిరి సుందరగఢ్ జిల్లాలలో వంటలు పొవడంవలు ఆహారధాన్యాలకు తీవ్రమైన కొరత ఏర్పడినది

తుపాను, వరదబాధితుల సహాయార్థం లోగడ మంజూరు చేసిన 2కోట్ల 25లక్షల రూపాయలుకాక అదనంగా 31 కోట్ల 46 లక్షల రూపాయలు మంజూరు చేయవలసినదని కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వం కోరినది

ఉదారంగా కేంద్రం సహాయం చేయకపోతే "ఆకలిదావుల"ను నివారించజాలమని ఒరిస్సా రెవెన్యూ మంత్రి ప్రతాప్‌చంద్ర మహంతి నిన్న ఇక్కడ పత్రికావిలేకరుల గోష్ఠిలో చెప్పారు

స్వార్థపరులను సహకార సంఘాల నుండి ఉద్వాసన

ఢిల్లీ పాంతం బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

సహకార సంఘాలలో స్వార్థపరుల ప్రాబల్యాన్ని అరికట్టడానికి ఉద్దేశించిన ఢిల్లీ సహకార సంఘాల బిల్లును లోక్‌సభ నిన్న ఆమోదించినది

బడా వ్యాపారులు, వర్తకులు, యితర దళారీలకు సహకార సంఘాలలో స్థానం లేకుండా చేయడం యీ బిల్లు ఉద్దేశాలలో ఒకటిగా ఉన్నది

చిటగాంగ్‌కు క్రూడ్ ఆయిల్ సరఫరాకు ఒప్పందం

బొంబాయి, ఏప్రిల్ 11 (పిటిఐ)

చిటగాంగ్ నూనె శుద్ధి కర్మాగారానికి ఐదు లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ సరఫరాకు సంబంధించిన ఒప్పందంపై భారత ఆయిల్ కార్పొరేషన్, బంగ్లాదేశ్ సంస్థ ప్రతినిధులు నిన్న ఇక్కడ సంతకాలు చేసారు.

ఆ ఒప్పందం ప్రకారం నెలకు లక్ష టన్నుల చొప్పున వచ్చే ఐదు నెలలలో నూ ఐదు లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ సరఫరా చేయవలసిఉన్నది

వర్షియన్ సిందు శాఖనుండి లక్షటన్నుల మేర మర్పన్ రకం క్రూడ్ ఆయిల్‌ను, నాలుగు లక్షల టన్నుల మేర అవడీకాడి రకం క్రూడ్ ఆయిల్‌నూ దిగుమతి చేసుకోవడానికి భారత ఆయిల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసుకున్నది.

పాకిస్తాన్‌లోని బెంగాలీలను స్వదేశం రప్పించడానికి కృషి

ఢాకా, ఏప్రిల్ 11 (పిటిఐ)

పాకిస్తాన్‌లోని బెంగాలీ జాతీయులను స్వదేశానికి రప్పించుకొనే విషయమై బంగ్లాదేశ్ ప్రభుత్వం చేయగలిగినంతగా కృషి చేస్తున్నదని ప్రధాని షేక్ ముజీబుర్ రహమాన్ నిన్న తెలిపారు

బంగ్లాదేశ్ రాజ్యాంగ పరిషత్తులో ఒక సభ్యుడు ఈ అంశాన్ని ప్రస్తావనకు తేగా పాకిస్తాన్‌లో నాలుగు లక్షల మంది బెంగాలీలు చిక్కుపడి ఉన్నారనీ, వారిని స్వదేశానికి రప్పించుకొనే విషయమై ఐక్యరాజ్య సమితితో వివిధ దేశాల అధిపతుల సహకారాన్ని కోరతమెందని షేక్ ముజీబుర్ రహమాన్ తెలిపారు

బంగ్లాదేశ్‌లోని పాకిస్తానీలను వారి దేశం పోవడానికి అనుమతించితామని యుద్ధ నేరస్తులను మాత్రం విచారణకు పెడుతామని ఆయన అన్నారు.

చెరకు బకాయాలు చెల్లించనిమిల్లులపై చర్య

న్యూఢిల్లీ ఏప్రిల్ 11 (పిటిఐ)

చెరకులనుండి తీసుకున్న చెరకు ధర చెల్లించని వందదాగ మిల్లు యజమానులపై యు పి ప్రభుత్వం తగు చర్య తీసుకుంటున్నదని చెరకు బకాయాలను నిర్ణీతకాలంలో చెల్లించని మిలను రెవిన్యూలాండ్‌లో ఉంచినదని నిన్న లోక్‌సభలో ఒక ప్రశ్నకు ప్రాతమూలకంగా సమాధానం ఇచ్చారు

చెరకు ధర చెల్లించని 48 వందదాగ మిల్లులనుంగి బకాయాలవసూలుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసినదని 19 మిలులకు రిసీవర్లను నియమించారని ఆరు మిలులను వేలం పెడుతున్నారని వ్యవసాయశాఖ సహాయమంత్రి ప్రొఫెసర్ షేర్‌సింగ్ తెలిపారు

బీహార్ ప్రభుత్వం కూడా చెరకు ధర చెల్లించని మిలులపై చర్య తీసుకుంటున్నదని. యు పి బీహార్, ఆంధ్రప్రదేశ్ మధ్యప్రదేశ్, పంజాబ్ హర్యానాలు. చెరకుధరను భూమిశిస్తువలె వసూలు చేయడానికి తగు శాసనాలు చేశాయని. వందదారను ఉత్పత్తి చేసే మిగతా రాష్ట్రాలు కూడా ఇటి చర్యనే తీసుకొరతోతున్నాయని ఆయన వివరించారు

విద్యుదీకరణ పథకం 'ఫీల్డ్ ఆఫీసు' మద్రాసులో ఏర్పాటు

విజయవాడ ఏప్రిల్. 11 (పిటిఐ)

విజయవాడ-మద్రాసు రైల్వేలైనువిద్యుదీకరణ పథకం ప్రధాన కార్యాలయాన్ని విజయవాడలోనే ఏర్పాటుచేయాలని రైల్వే బోర్డు లంగి నిర్ణయం గైకొన్నట్టు దక్షిణ మధ్యరైల్వే వర్కర్ యూనియన్ కార్యదర్శి శ్రీ సి. హెచ్ హరిరావు తెలియజేశారు.

దక్షిణమధ్యరైల్వేకు రైల్వే బోర్డునుండి ఈ మేరకు ఒక లేఖ అందినట్లు ఆయన చెప్పారు.

అయితే విద్యుదీకరణ పథకం ఫీల్డ్ ఆఫీసు మాత్రం మద్రాసులోనే నెలకొల్పు తారని ఆయన తెలియజేసారు.

ఈ పథకం ప్రధాన కార్యాలయాన్ని విజయవాడలోనే నెలకొల్పాలని రైల్వేబోర్డు తొలుత నిర్ణయించింది. అయితే దీనిని మద్రాసులో నెలకొల్పాలని ఆ తరువాత నిర్ణయం గైకొన్నారు

ప్రధాన కార్యాలయాన్ని విజయవాడలోనే నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులు దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సంఘం నాయకులు రైల్వే మంత్రిని అభ్యర్థించారు. దక్షిణ మధ్యరైల్వే సిబ్బంది తమ కోర్కెకు మద్దతుగా నిరాహార దీక్షలు కూడా జరిపారు

వ్యవసాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం వాయిదా

హైదరాబాద్, ఏప్రిల్ 11

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాల్గవ వార్షిక స్నాతకోత్సవం ఏప్రిల్ 15న జరుగవలసి ఉండగా వాయిదా వేశారు తర్వాత నిర్ణయించి తేదీ తెలుపుతారు.

రైల్వేలకు సరఫరా చేసే బొగ్గుధర హెచ్చింపు

కేంద్రమంత్రివర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

వట్టిమ బెంగాల్, బీహార్‌లలోని గనుల నుండి రైల్వేలకు సరఫరాచేసే బొగ్గుధరను టన్నుకు రెండు రూపాయలనుండి మూడు రూపాయలవరకూ పెంచాలని కేంద్రమంత్రివర్గం నిర్ణయించినది.

సింగరేణి గనులనుండి సరఫరా అయే బొగ్గు ధరనుకూడా టన్నుకు 1 రూపాయి 70 పైసల మేర పెంచవచ్చు

సంవత్సరానికి సుమారు 150 లక్షల టన్నుల మేర బొగ్గు రైల్వేలకు సరఫరా అవుతుంది ఈధర పెంచివేయడంవల్ల ప్రభుత్వానికి కోటి 60 లక్షలనుండి కోటి 80 లక్షల రూపాయలవరకు అదనంగా ఖర్చు అవుతుంది

గోధుమల సేకరణ ధర నిర్ణయాన్ని కేంద్రమంత్రివర్గం నిన్న బాయిదావేసినది

సైన్యంలో స్వల్పకాలిక కమిషన్ కోర్సు

న్యూఢిల్లీ ఏప్రిల్ 11

భారత సైనికదళంలో 16 స్వల్పకాలిక సర్వీసు కమిషను కోర్సును ఏప్రిల్ అక్టోబరు మాసంలో మద్రాసులోని అధికారుల శిక్షణ పాఠశాలలో ప్రారంభిస్తారు దీనికి ఇంటర్మీడియేట్‌గాని, దానికి సమానమైన అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తులు పెట్టుకోవచ్చును 1972 అక్టోబరు 1వ తేదీ నాటికి అభ్యర్థుల వయస్సు 19-25 సంవత్సరముల మధ్య ఉండాలి.

అభ్యర్థులు తమ దరఖాస్తులను తెలంగాణంపై పేరు, తండ్రిపేరు పూర్తిచిరునామా, జాతీయత, వయస్సు అర్హతలను 1972 మే 15 వ తేదీలోగా దగ్గరలోఉన్న సబ్-ఏరియా, లేక బ్రిగేడ్ కేంద్రకార్యాలయానికి అందజేయాలని అధికార ప్రకటనలో తెలుపుతున్నారు.

అర్జెంటైనా గెరిల్లాల నిర్బంధంలోని ఫియట్ అధినేత కాల్చివేత

బ్యూనస్‌ఎయిర్స్ ఏప్రిల్ 11 (ఎ పి)

గతవారం 21వ తేదీనుండి గెరిల్లాలనిర్బంధంలో ఉన్న అర్జెంటైనా ఫియట్ కార్ల కంపెనీ అధినేత ఓబెర్టాన్ సల్లుస్టోను కాల్చి చంపివేసినట్లు పోలీసువర్గాలవారు తెలిపారు

ఆయన మృతదేహం కనిపించినదని పోలీస్ వర్గాలవారు తెలిపారు.

150 మంది బందిపోట్లు లొంగిపోయే సూచన

భోపాల్, ఏప్రిల్ 11 యు ఎన్. ఐ: పి టి ఐ)

దాలాకాలంగా బందిపోటు జీవితం సాగిస్తున్న 150మంది ఈ వారంలోలొంగిపోయి, సాధారణ పౌర జీవితంలో ప్రవేశిస్తారు

అడవులలో బందిపోట్లు నివసిస్తున్న పాంతాలను సందర్శించి వారితో సంప్రదింపులు జరిపిన యు ఎన్ ఐ విలేకరికి తెలిగిన అభిప్రాయమిది

లొంగుబాటుకు సంబంధించిన తుది ఏర్పాట్లు చేయడానికి సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ రేపు మోరెనా జిల్లాలోని భింద్ పట్టణానికి వస్తున్నారు

లొంగిపోయిన బందిపోట్లను న్యాయస్థానాలు విచారణ జరిపినప్పటికి, మరణ శిక్షలు విధించినసందర్భాలలో ఉరితీయడం పట్టుకు జరగదని అధికారులు హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది

మధోసింగ్ అనే బందిపోటు నాయకుడిని యు ఎన్. ఐ విలేకరి అడవులలో కలుసుకున్నాడు.

"కొందరు గుట్టలలో ఈరకమైన జీవితం సాగించడంఅంటే మాకు రోతపుట్టింది అందుకే లొంగిపోవడానికి నిశ్చయించుకున్నాము" అని మధోసింగ్ చెప్పాడు.

"జీవులోవచ్చినందుకు జాకీపొట్టాపేసుకున్నందుకూ మిమ్మల్నిచూసే అనమానం కలుగుతున్నది." అని మధోసింగ్ మొదట అన్నప్పటికి ఇంటర్వ్యూ ఇచ్చాడు

మధోసింగ్ కొంతకాలం కింద ఉపాధ్యాయుడుగా. సైనికదళంలో కాంపౌండరుగా కూడా పనిచేసాడు తాను తన ముఠాకాకుండా ఇంకా అనేకమంది ఇతరులుకూడా లొంగిపోతున్నట్టు నాయకుడు ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పాడు.

న్యూఢిల్లీ: శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ప్రధానమంత్రిని కలుసుకుని బందిపోటు దొంగల లొంగుబాటు వ్యవహారం గురించి మాట్లాడారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీకూడా శ్రీ జయప్రకాశ్ వెంట ప్రధానమంత్రిని కలుసుకున్నారు.

వార్తా పత్రికల ఆర్థిక వ్యవహారాల పరిశీలనకై ఐదుగురు సభ్యులకమిటీ

న్యూఢిల్లీ ఏప్రిల్, 11 (పిటిఐ)

దేశంలోని వార్తా పత్రికల పరిశ్రమ ఆర్థిక వ్యవహారాలను గురించిన జాతీయ స్థితిగతులను పరిశీలించటానికై కేంద్ర ప్రభుత్వం ఏడుగురు సభ్యులుగల కమిటీని నియమించినట్లు నిన్న ప్రకటించింది

కలకత్తాలోని ప్రెసిడెన్సీ కళాశాలలో అర్థశాస్త్ర ఆచార్యుడుగా పనిచేసే రిటైర్ అయిన డాక్టర్ బటూతోష్ మిశ్రా ఈ కమిటీ అధ్యక్షుడుగా ఉంటారు.

కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఫైనాన్సియల్ అడ్వైజర్ ఆఫీసర్ శ్రీ రాజగోపాలన్. టన్నెట్ కొలిమాన్ కంపెనీ ప్రొడక్షన్ మేనేజర్‌గా పనిచేసి రిటైర్ అయిన శ్రీ కె సి. రామన్ పత్రికా సన్నుల బోర్డు స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఐ పి గుప్తా ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు

భారతీయ వార్తా పత్రికల రిజిస్ట్రార్ శ్రీ జి గోవిందన్ ఈ కమిటీ సభ్యుడుగా కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

కోరుట్ల హౌసింగ్ కాలనీ నిర్మాణానికి మంజూరు

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్ ఏప్రిల్ 11

కరీంనగర్ జిల్లా షెడ్యూల్డు కులాలు. తెగల సహకార గృహనిర్మాణ సంఘం హరిజనులకు ప్రభుత్వం సాంఘిక సంక్షేమశాఖ ద్వారా సమకూర్చిన స్థలంలో కోరట్ల హౌసింగ్ కాలనీ నిర్మించడానికై ఇటీవల మంజూరు చేసింది ఒక్కొక్కరికి 1800 రూపాయల వంతున 80 మంది హరిజనులకు గృహనిర్మాణానికై ఆర్థిక సహాయం చేసారు కరీంనగర్ నుండి నిజామాబాద్ వెళ్లే పెద్దబ్రిడ్జి రోడ్డు సమీపంలో కేటాయించిన స్థలంలో హరిజనులు తమ గృహనిర్మాణ పనులను చురుకుగా సాగిస్తున్నారు

నేడే చూడండి



సాగర్ హైదరాబాద్ రిగల్ భద్రాచలం
అప్సర లాల్‌దర్వాజ మినర్వా సికిందరాబాద్
రోజూ 3 ఆటలు 3-00 6-15 9-30
తదుపరిమార్పు
లక్ష్మి వరంగల్ రమేష్ నిజామాబాద్
శ్రీ నారద ఫిలిమ్స్ రిలీజ్

41వ సంయుక్త వారం



అమర్-చిల్కలగూడ
రోజూ 3-30, 6-00, 9-30
జగదీశ్-వనపర్తి
మలికార్జున-మాన్సి
నరసింహ-నాగార్జునసాగర్
— ప్రత్యేకాకర్షణ —
శుద్ధానందలో ప్రేమనగర్ శతదినోత్సవంలో కారాగారం పొందికతో నివులు పాల్గొంటున్నది తం వదర్శించబడుతున్నది

7వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2-30 6-00, 9-30



వసంత్ హైదరాబాద్ చిత్రాణి సికిందరాబాద్
శ్రీనివాస్ వరంగల్ నటరాజ్ మహబూబ్‌నగర్

12వ సంయుక్త వారం
పిల్లా? పిడుగా?
దీపక్-హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30
జవహర్ సరస్వతి కమల్
జగిత్యాల తాండూర్ నిర్మల్
విజె రామా అశోక్
జహీరాబాద్ పలంపల్లి గోదావరిఖని
ఏ ఎస్ ఆర్ పిక్చర్స్ రిలీజ్

14-4-72 శుక్రవారం
మ: 3-30కు విడుదల
రాజశ్రీ ప్రొడక్షన్స్ (ప్రై) లిమిటెడ్
ఉపహార్
(ఈస్మన్ కలర్)
సంగీత్-సికిందరాబాద్
రోజూ: 3-30, 6-30 9-30

13వ సంయుక్త వారం



ప్రభాత్-హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
వెంకటేశ్వర-నంగారెడ్డి

12వ సంయుక్త వారం

సుదర్శన్ హైదరాబాద్ అంజలి సికిందరాబాద్
రోజూ 3 ఆటలు: 2-45 6-15, 9-30 2-15, 6-15, 9-30
రామా-వరంగల్ వెంకటలక్ష్మి-ఖమ్మం
ఆమని రిలీజ్

14-4-72 తేదీన గొప్ప పునఃప్రారంభం
అలంకార్-సికిందరాబాద్
వీనస్ పిక్చర్స్ పెళ్ళి కానుక

ఏ నాగేశ్వరరావు వి సరోజాదేవి, కృష్ణకుమారి, జగ్గయ్య, రేలంగి గిరిజ గుమ్మడి
రోజూ: 2-30, 6-00, 9 30
నవయుగ

14-4-72 తేదీన గొప్ప విడుదల
చలం సమర్పించు శ్రీ కల్పనచిత్ర వారి
సోమరిపోతు

దర్శకత్వం. వి, రామచంద్రరావు
నిర్మాత: బాబూరావు
తా॥ చలం, విజయలలిత జ్యోతిలక్ష్మి, భాయాదేవి. రాజనాల, అల్లు రామలింగయ్య చంద్రమోహన్
సంగమ్ హైదరాబాదు
కమల్ చాదర్‌ఘాట్
చిత్రాణి సికిందరాబాదు
శుక్ర, శని ఆదివారం రోజూ 4 ఆటలు: ఉ: 11—00, 2—30, 6—00, 9—30.
ప్రభాత్ ఖమ్మం
రమేష్ నిజామాబాద్
??? వరంగల్
పూర్ణా రిలీజ్

సైగాన్ సమీపాన మందుగుండు నిల్వల కేంద్రం పేల్చివేత

అన్‌లాక్ పట్టణంపై కమ్యూనిస్టు దళాల ముట్టడి

సైగాన్, ఏప్రిల్ 11 (రాయిటర్)

సైగాన్‌కు తూర్పుదిశలో సుమారు 17 కిలోమీటర్ల దూరాన మందుగుండు సామగ్రి నిల్వచేసే కేంద్రంలోకి సొరంగద్వారా ప్రవేశించి గెరిలాలు నేలకు అల్లవారజామున ధ్వంసానికి పేల్చివేసారు. ఆ కేంద్రంలో సుమారు వాటిగవచంతు భాగం పేలిపోయినదని అమెరికా సైనికవర్గాలవారు తెలిపారు.

సాన్‌కుయ్‌హావద్దకల ఆ కేంద్రం పేలడంతో సైగాన్ నగరంకూడా దద్దరిల్లినది. కమ్యూనిస్టు గెరిల్లాలలో ఒకరు మృతి చెందారు. ఫలితంగా బలాలకు సంభవించిన జననష్టాన్ని గురించి అధికారులు లెలపలేదు.

సైగాన్‌కు పందలిలోపీరరి దూరం లోపల అన్‌లాక్ పట్టణాన్ని నిన్న కమ్యూనిస్టు సేనలు ముట్టడించడంతో సైగాన్ నగర భవితవ్యం అనలె సందిగ్ధ స్థితిలో పడగా, నేటి తెలవారజామున మళ్ళీ ఈ దాడి జరిగినది. దక్షిణ వియత్నామ్ కమోతన సైన్యానికి చెందిన తొమ్మిదవ డివిజన్ ముట్టడించడంతో అన్‌లాక్ పట్టణంలోనే పది వేలమంది సైగాన్ పభుత్వ సైనికులు చిక్కుపడి పోయారు. 60 ట్యాంకులలో కూడిన కమ్యూనిస్టు శకటాలు కూడా ఆ పట్టణానికి అభిముఖంగా పురోగమించి వస్తున్నాయి.

ఆ పరిస్థితిని తట్టుకోవడానికి పంద ట్యాంకులతోసహా మరి పదివేలమంది సైనికులను, ఇతర సహాయాన్నిటితోసహా సైగాన్ పభుత్వం నిన్న తరలించినది అయితే వారు వయనిసున్న రహదారిలోని లాయిపే సైనిక కేంద్రాన్ని కమ్యూనిస్టుదళాలు నక్షీపివస్తున్నట్లు తెలిసినది. సైగాన్‌రక్షణలో అది బలమైన కేంద్రం. రాజధానీనగరం నుండి కాంబోడియా సరిహద్దుకు వెళ్ళ ఆరోడులో లాయిపే పట్టణం సైగాన్‌కు 40కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. సైగాన్ పభుత్వ సైన్యంలోని ఐదవపదాతి దళానికి అది కేంద్రం. సైగాన్ పభుత్వ దళాలు అన్‌లాక్ చేరాలంటే దారిలోకమూ విన్ట్ దళాలను ఎదుర్కొనవలసి ఉంటుంది.

మరి రెండు యుద్ధ విమానాలను కూల్చివేయడంతోసహా కమ్యూనిస్టుదళాలు మరికొన్ని విజయాలు సాధించినట్లు ఉత్తర వియత్నామ్ వార్తా సంస్థ గత రాత్రి తెలిపినది.

ముఖ్యమైన ఒక కమ్యూనిస్టు కేంద్రాన్ని ధ్వంసం చేసారు. మరి రెండు స్థావరాలను కూడా వశపరచుకున్నట్లు ఆవార్తా సంస్థ తెలిపినది.

కాంబోడియా సరిహద్దులలోని తయేన్ ఎన్‌గావ్ స్థావరాన్ని, కాన్‌గాంగ్ స్థావరాన్ని కమ్యూనిస్టుదళాలు వశపరచుకున్నారు. ఆ తేనిన్‌లోని ముఖ్యమైన కమ్యూనికేషన్ కేంద్రాన్ని వశపరచుకుని అమెరికన్‌సలహాదారులతోసహా శత్రువులను వధించడమో లేక నిర్బంధించడమో జరిగినదని ఆవార్తా సంస్థ తెలిపినది.

మరికొన్ని యుద్ధనౌకల పయనం

సౌకడియోగో (కాలిఫోర్నియా): దక్షిణ కాలిఫోర్నియా నౌకాదళ స్థావరం నుండి మరికొన్ని యుద్ధనౌకలు ఎక్కడికోబయలుదేరి వెళ్ళాయనీ, వాటి సంఖ్య కనీసం ఎనిమిది ఉండవచ్చనీ ఎవి విలేకరి తెలిపారు. ఆ నౌకలు వియత్నామ్ వెళన్నట్లు నావికులు చెప్పారు.

లాంగ్‌బీచ్ నుండి బయలుదేరి వెళ్ళిన యుద్ధనౌకల గురించి అమెరికా నౌకాదళాధికారులు ఏమీ చెప్పలేదు. పాన్ డయాగో నుండి మరికొన్ని యుద్ధనౌకలు కొన్నాయి అమెరికన్ విమాన వాహక నౌకతో కలసి అవి వియత్నామ్ వెళ్ళగల ఎని భావిస్తున్నారు.

పాలస్తీనా ఉద్యమానికి ఇరాక్, రష్యాల మద్దతు

బాగ్దాద్, ఏప్రిల్ 11 (రాయిటర్)

ఉద్రాక్రమణ జరిపి ఇజ్రాయిల్ ఆక్రమించుకున్న ప్రాంతాలన్నిటికి విముక్తి కలిగి, పాలస్తీనా అరబ్ ప్రజల న్యాయమైన హక్కులు పునరుద్ధరించ బడేవరకు మధ్య ప్రాచ్యంలో నుస్థిర శాంతి స్థాపన సాధ్యంకాదని ఇరాక్ సోవియట్ యూనియన్ పునరుద్ఘాటించాయి.

కోసిగిన్ నాయకత్వాన సోవియట్ ప్రతినిధివరం యీ నెల 6వ తేదీనుండి 10వ తేదీవరకు బాగ్దాద్‌లో పర్యటించిన అనంతరం జారీచేసిన సంయుక్త ప్రకటనలో యీవిధంగా పేర్కొన్నారు.

పాలస్తీనా అరబ్బుల ఉద్యమాన్ని ఉత్తమదేశాలు బలపరిచాయి.

ఇరాక్-సోవియట్ మైత్రి ఒప్పందం చేసిన కాల అనంతరం సోవియట్ వర్గాని కోసిగిన్ నిన్న మాస్కోకు బయలుదేరి వెళ్ళారు.

బెంగాల్ పోలీసులతో తీవ్రవాదుల ఘర్షణలో ఐదుగురి మృతి

సిలిగురి ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

ఇరవారి పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని లటి జోటే పాంతాలలో నిన్న పోలీసులకు తీవ్రవాదులకు మధ్య జరిగిన ఘటనలో ఐదుగురు మరణించారు.

ఒక పోలీసు, గ్రామ రక్షణ దళం సభ్యుడు ఒకరు ముగురు తీవ్రవాదులు మరణించారని పోలీసులు చెప్పారు. ఈ సంఘర్షణ జరిగిన ప్రాంతంనుండి నలుగురిని అరెస్టు చేసారు. పరిసర ప్రాంతాలలో గాలింపు ఫలితంగా మరి పదిమంది తీవ్రవాదులను అరెస్టు చేసారు. మావో సాహిత్యం చేత బాణాలను వారనుండి స్వాధీనం చేసుకున్నారు.

వ్యవసాయ దారుల సంక్షేమకార్యక్రమాలపై ఢిల్లీలో చర్చాగోష్ఠి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

నిన్నటికారు రైతులు, చేద రైతులు వ్యవసాయ కూలీల కొరకు ఏర్పాటుచేసే కార్యక్రమాలపై జాతీయ సదస్సును ఈ నెల 11వ తేదీన న్యూఢిల్లీలోని కేంద్రీయ భవనంలో ప్రారంభిస్తారు. మూడురోజులపాటు జరిగే ఈ సదస్సును కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమద్ ప్రారంభిస్తారు.

జాతీయ స్థాయిలో ఈ సదస్సును ఏర్పాటుచేయడం ఇదే ప్రథమం అయితే లోగడ మైసూరు, రాంచీ, నడ్డారీ లక్నో లలో రాష్ట్రస్థాయి గోష్ఠి కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ సదస్సులో దేశంలోని వివిధ పాలనాంశాలకు చెందిన పరిపాలనా నిర్వహణ అధికారులూ, శాస్త్రవేత్తలూ పెట్టుబడిదారులూ పాల్గొంటున్నారు. సన్నకారు రైతులు, చేదరైతులు, వ్యవసాయకూలీల అభివృద్ధికి నడుపబడిన కార్యక్రమాలపై సుదీర్ఘ చర్చలు జరుపుతారు.

హైదరాబాద్ కెమికల్ ఫార్మస్యూటికల్స్ కార్మిక సంఘం

హైదరాబాద్ ఏప్రిల్ 11

ఎ. ఐ. టి. యు. సి. కి అనుబంధంగా ఉన్న హైదరాబాద్ కెమికల్, ఫార్మస్యూటికల్ కార్మిక సంఘం కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు.

అధ్యక్షులు ఎం. ఎ. రజాక్ (అధ్యక్షుడు) లక్ష్మీనారాయణ, బుచ్చయ్య (ఉపాధ్యక్షులు), మహమ్మద్ గౌస్ (ప్రధాన కార్యదర్శి), నారాయణ (సంయుక్త కార్యదర్శి) అప్పి (ఆర్గనైజింగ్ కార్యదర్శి) మహేశ్‌దాస్ (కోశాధికారి) హరిక్రిష్ణ (వాలంటీర్ ఇన్ చార్జి) విధానపరిషత్ సభ్యుడు శ్రీ కె.ఎల్. నరేందర్ (సలహాదారు).

పాకిస్తాన్‌నుండి పరిహారం కోరాలని రాజ్యసభలో సూచన

న్యూఢిల్లీ ఏప్రిల్ 11 (పి టి ఐ)

బంగాదేశ్ శరణార్థుల పోషణకుఅయిన కర్చులకు నిమిత్తం పాకిస్తాన్‌నుండి పరిహారం కోరాలని రాజ్యసభ సభ్యులు నిన్న సూచించారు.

ఆగంతుకనిధి నుండి అత్యవసర కర్చులకు సొమ్ము వాడుకునే పరిమితిని లక్షకు పెంచడానికి ఉద్దేశించిన సవరణ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్నప్పుడు సభ్యులు యీ విధంగా సూచించారు.

మల్కాపురంలో అగ్నిప్రమాదం

ఆదోని, ఏప్రిల్ 11

మెదక్ జిల్లా ఆదోని తాలూకాలోని మల్కాపురం గ్రామంలో గత శనివారం వాడు సంభవించిన అగ్ని ప్రమాదంలో 6 ఇళ్ళు 60 పరిగడి చొప్పువాములు దగ్ధమై పోయాయి. దాదాపు 40 వేల రూపాయల విలువైన పంట గ్రామం కాలిపోయింది.

రక్షణనిధికి ఫైర్‌స్టోన్ టైర్ కంపెనీ 2 లక్షల 50వేలు విరాళం

సికింద్రాబాద్, ఏప్రిల్ 11

ఫైర్‌స్టోన్ టైర్ అండ్ రబ్బరు కంపెనీ ఆఫ్ ఇండియాసంస్థ పదాన మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్ జె రెడ్డి జాతీయ రక్షణనిధికి 2లక్షల 50 వేల రూపాయల చెక్కును విరాళంగా ప్రధాని ఇందిరా గాంధీకి సమర్పించారు.

విజయవాడలో అనధికార క్లియరెన్స్ ఏర్పాట్లు

విజయవాడ, ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

విజయవాడలో బ్యాంకర్ల ప్రమేయం లేకుండా అనధికారిక క్లియరింగ్ హౌస్ ఒకటి పనిప్రారంభించినది.

క్లియరింగ్ హౌస్ సిబ్బంది నిరవధికంగా పని మానివేత సమ్మెను కొనసాగిస్తున్న దృష్ట్యా బ్యాంకర్లు ఈ ఏర్పాట్లు చేయవలసి వచ్చినట్లు తెలుస్తున్నది.

నిన్న మొదటిరోజున ఈకొత్త క్లియరింగ్ హౌస్ పరిధి బాంకుల మధ్య సుమారు 70 లక్షల రూపాయల చెక్కులవాదేవీలను పరిష్కరించినదనీ బ్యాంకర్ల పక్షాన కార్యదర్శి శ్రీ ఆర్ సి హెచ్ విఠలరావు తెలిపారు.

ఈ కొత్త క్లియరింగ్ హౌస్‌ను పంజాబ్ నేషనల్ బ్యాంక్ భవనంలో ఏర్పాటుచేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రా బ్యాంక్ శాఖలు తప్ప అన్ని బ్యాంకులు ఈ క్లియరింగ్ హౌస్‌లో పాల్గొంటున్నాయి.

ఈ కొత్త ఏర్పాటును ధాతాదార్లు ఇబ్బందులను నివారించే నిమిత్తం చెక్కులపై వీరు క్లియరెన్స్ మినహాయించారు. "క్లియరెన్స్ పేమెంట్" ముందలు హస్తం పేసారు.

రామచంద్రాపురం ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 11

రామచంద్రాపురంలో భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ ప్రాంతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవానికి మెదక్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పి నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు.

పాఠశాలలో వయోగళాలతోపాటు అన్ని వసతులు ఏర్పాటుచేసి బిలాలో ఒక ఆదర్శ పాఠశాలగా మార్పు చేయడానికి ఏర్పాట్లు చేయగలమని అధ్యక్షోపన్యాసంలో శ్రీ నరసింహారెడ్డి వెల్లడించారు.

టి హెచ్ ఇ ఎల్ స్కూల్ కమిటి చైర్మన్ అటల పొటేలలోని విజేతలకు బహుమతులు పంచి పెట్టారు.

విద్యార్థి సంఘ కళల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ కేపాదలం ప్రసంగించారు.

అంతకు ముందు ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె రామసుందర్ సభికులకు స్వాగతం చెప్పారు.

శ్రీ కె అప్పారావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ టి రామలింగం పట్టణంలోని ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆ తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

సాంస్కృతికి కార్యదర్శి శ్రీ ఎమ్ బ్రహ్మానందరెడ్డి వందన సమర్పణ చేసారు.

బీహార్ విధానపరిషత్తుకు ఏడుగురు కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక

పాట్నా ఏప్రిల్ 11 (పి టి ఐ)

బీహార్ శాసన పరిషత్తు ద్వైవార్షిక ఎన్నికలో కాంగ్రెస్ నిలబెట్టిన ఎడుగురు అభ్యర్థులు ఎన్నికయినారు. వారే ఇదు స్థానాలకు పతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థులు ఇదరు సోషలిస్టుపార్టీ జనసంఘ్ కమ్యూనిస్టుపార్టీ నుండి ఒక్కొక అభ్యర్థి ఎన్నికయినారు.

ఈ పన్నెండు మంది విధానసభ నియోజక వర్గంనుండి ఎన్నికయినారు.

దేవరకొండ సమితి గ్రామసేవకులు, సేవికల సంఘం

దేవరకొండ ఏప్రిల్ 11

నల్గొండజిల్లా దేవరకొండ పంచాయతి సమితిలోని గ్రామ సేవకులు, సేవికల సంఘం కార్యవర్గ సభ్యులుగా ఇటీవల ఈ క్రింది వారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు శ్రీ వి యాదగిరి, ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఎ సుశీలమ్మ, ప్రధాన కార్యదర్శి. శ్రీ సయ్యద్ మోయినుద్దీన్ సలహాదారుడు: శ్రీ మహమ్మద్ జాఫర్‌అలీ

సభ్యులు: శ్రీయుతులు మహమ్మద్ అహమ్మద్‌ఖాన్ ఆర్ కొండయ్య ఎమ్ అనంతరాములు

హిందూమతంలోకి క్రైస్తవ వనిత పునరాగమనం

హైదరాబాద్ ఏప్రిల్ 11

చిర్యాల సమీప కాటికూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నర్సుగా పనిచేస్తున్న క్రైస్తవ యువతి కుమారి మారా హిందూ మతాన్ని తిరిగి స్వీకరించినది. విశ్వ హిందూ పరిషత్, సిద్దిపేట విభాగంవారు ఈ "పునరాగమన" కార్యక్రమాన్ని నిర్వహించారు.

వెంకట ఉయంతిగా పేరు మార్చుకున్న ఈ యువతిని సిద్దిపేట కళాశాల విద్యార్థి శ్రీ వై రామచందర్‌రావు వేంకటేశ్వర దేవాలయంలో వివాహమాడారు.

ఈ సందర్భంగా ఏర్పాటయిన బహిరంగ సభలో పరిషత్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ కె.బి. సోమయాజులు ఈ క్రింది వారితో కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.

శ్రీయుతులు రాధాకృష్ణమూర్తి (అధ్యక్షుడు) రాములు (కార్యదర్శి) మొలుగు మోమయ్య (సంయుక్త కార్యదర్శి) ఎ నర్సింగరావు. పులూరు రాజేశం, బాల నర్సయ్య కొరఅంతయ్య, లేక మల్లేశం మానెపరశురాం, గోపాల కృష్ణమూర్తి శ్రీమతి సావిత్రి (సభ్యులు)

శ్రీరాములు వందన సమర్పణ చేసారు.

ఎన్నికల నిర్వహణ తీరుపై దర్యాప్తునకు ప్రభుత్వ నిరాకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (పి టి ఐ)

ఇటీవల జరిగిన విధానసభ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాలను వశపరచుకోవడంతో సహా పలు అక్రమాలు జరిగాయనే ఆరోపణలను పురస్కరించుకుని వాటిని విచారించే నిమిత్తం పార్లమెంటరీ కమిటీని కానీ, పార్టీలోటి సంబంధం లేని ప్రముఖులతో కమిషన్‌ను కానీ నియమించాలనే అభ్యర్థనను న్యాయశాఖ సహాయమంత్రి నీతిరాజ్ సింగ్ నేడు లోక్‌సభలో నిరాకరించారు.

మార్క్సిస్ట్ సభ్యుడు శ్రీ జ్యోతిర్మయి బాసు జనసంఘ్ నాయకుడు శ్రీ ఎ బి వాజపేయి అవిధంగా అభ్యర్థించారు. అటువంటి అవసరం ఉన్నట్లు ప్రభుత్వం భావించడం లేదని శ్రీ చౌదరి చెప్పారు.

బ్రిటిష్ లేబర్ పార్టీ ఉపనాయకుడు జంకిన్స్ రాజీనామా

లండన్, ఏప్రిల్ 11 (రాయిటర్)

యూరప్-ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశం నమస్యపై ప్రతిపక్ష లేబర్ పార్టీ ఉపనాయకుడు రాయ్ జంకిన్స్ రాజీనామా చేసారని తెలుస్తున్నది.

ప్రతిపక్ష "పర్యన్న - మంత్రివరం"లోని ఇద్దరు సభ్యులు కూడా రాజీనామా చేసారు.

ఉత్పాదకశక్తి వినియోగంపై ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (పి.టి.ఐ)

ఉత్పత్తిని గరిష్ఠ స్థాయిలో వినియోగించుకొనడానికి సంబంధించి పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థలూ, విదేశీ పెట్టుబడి అధికంగాకల సంస్థలూ పెట్టుకొనే దరఖాస్తుల పరిశీలనకు ఇటీవల ఏర్పాటైన విభాగం ఇంతవరకూ 18 దరఖాస్తులలోనూ 13 దరఖాస్తులను పరిశీలించి పంపినది.

ఆ విభాగం లేవనెత్తిన ప్రశ్నలపై ఉన్నది. పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి మొయినుల్ హక్ చౌదరి అధ్యక్షతన నేడు ఇక్కడ జరిగిన సలహాసంఘ సమావేశంలో పై సమాచారం అందజేసినట్లు తెలుస్తున్నది.

నిజామాబాద్‌లో రోటరాక్ట్ క్లబ్

నిజామాబాద్ ఏప్రిల్ 11

నిజామాబాద్‌లో రోటరాక్ట్‌క్లబ్ కార్యవర్గ సభ్యులుగా కిటీ చైర్మన్ శ్రీ మధుసూదన్ అధ్యక్షతన ఇటీవల ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు ఎన్ సుందర్ ఉపాధ్యక్షుడు వి రాజేశ్వర్ ప్రధాన కార్యదర్శి: కె విఠల్ సంయుక్త కార్యదర్శి: బి ప్రభాకర్ కోశాధికారి: దిలీప్‌కుమార్ మోహతా

డైరెక్టరు: శ్రీయుతులు వి గంగాధర్ గౌడ్, వి విజయకుమార్, ఎస్, మిరావలి ఎమ్ శ్రీనివాస్.

నిర్మల్ ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు

నిర్మల్ ఏప్రిల్ 11

రాష్ట్రోపాధ్యాయ సంఘం నిర్మల్‌శాఖ నూతన కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు.

శ్రీయుతులు డి లింబగిరి (అధ్యక్షుడు) ఎస్ లక్ష్మణ్‌రావు (ఉపాధ్యక్షుడు) డి సుదర్శనస్వామి (కార్యదర్శి) మహమ్మద్ మూసుద్దీన్ (సంయుక్త కార్యదర్శి) జి నరసింహులు (కోశాధికారి) విఠల్‌రావు ఎస్. సేనయ్య (ఆర్థిక సంఘ సభ్యులు).

బీడీ ఉత్పత్తిదారుల సంఘ సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ ఏప్రిల్ 11

బీడీ పరిశ్రమకు సంబంధించిన వివిధ సమస్యలను చర్చించడానికి బీడీఉత్పత్తిదారులు పొగాకు వర్తకుల సమన్వయ సమావేశం యీనెల 16వ తేదీన నిజామాబాద్‌లో జరుగుతుందని ఆ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బాబూరావు తెలిపారు.

వ్యవసాయదారులకు:
మార్పు చేయ బడిన RS09/124 ట్రాక్టరు
అరు వ్యవ సాయపు పనులు నిర్వర్తిస్తుంది:

● దున్నుట ● దుక్కి దున్నుట ● కోసి కుప్పవేయుట ● నూర్చుట ● స్ప్రేయింగ్ మరియు డస్టింగ్ ● బంగాళాదుంప తీయుట

మరియు అనేక ఇతర వ్యవసాయానికి సంబంధించని పనులు గూడా:
● రవాణా
● నీరు పంపింగ్
● తిండ్చుట
● లోడింగ్
● లాగుకొనివచ్చుట



మార్పు చేయబడిన RS 09/124 ట్రాక్టరు అద్భుతంతమైన వ్యవసాయ సాధనముగా రూపొందించుటకు గల అనేక ప్రత్యేక లక్షణాలు మరియు ప్రయోజనాలను గమనించండి:-

■ ప్రకటించబడిన ధరలలో, అది 20/25 హెచ్.పి. ప్రకారం పాలు పట్టిన ధరగల ట్రాక్టరు.

■ ట్రాక్టరు యొక్క ఫలవంతమైన ఉపయోగం కోసం కనీస పెట్టుబడి కొనుగోలుదారులకు సర్వతోముఖ శిక్షణ ఇవ్వబడుతుంది.

■ భారతదేశంలో ఏ ఇతర ట్రాక్టరు లాగా గాక, RS 09/124 ట్రాక్టరుపై మూడు సాధనాలను ఒకేసారి వాడవచ్చును.

■ మౌంటెడ్ టర్న్ ఎబౌట్ నాగలి మరియు మౌంట్ బార్ నాగలిలాంటి మౌంటెడ్ సాధనాలతో భూసార పరిస్థితులకు అనుగుణంగా ఫలవంతమైన కలయికలు చేసుకోవచ్చును.

■ రెండు పిటిఓ పాయింట్లుగల ట్రాక్టరు ఇది ఒక్కటే—మిగిలిన మరియు చెమక యంత్రాలు ఒక్క పిటిఓ మాత్రమే కలిగివున్నవి.

■ సిబ్బందులైన ఉద్యోగులు మరియు జాతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ యంత్రాలు ఉన్నవి.

■ ట్రాక్టరును మూడు వ్యవసాయ పరిస్థితులు మరియు వాతావరణ కాలంలో ఉపయోగించి విశిష్టతలు చేయబడినవి.

■ మా ప్రాంతీయ శాఖలు మరియు డీలర్షిప్ సంస్థలు ఎప్పటికప్పుడు సలహాలు ఇస్తాయి.

ఫిబ్రవరి 1972లో, పంజాబ్‌లోని ఆలిండియా పార్మర్స్ ఫెయిర్ అండ్ అగ్రో-ఇండస్ట్రియల్ ఎక్స్‌పోజిషన్‌లో ట్రాక్టరు గ్రూపులో RS 09/124 రెండు బహుమతులు పొందిందంటే మీరు ఆశ్చర్యం చెందకండి.

వ్యవసాయము మార్పుచేయబడిన RS 09/124 ట్రాక్టరులో ఎంతో ఆనందపరుచుకుంటుంది. భారతదేశపు టాప్ పరిస్థితులకు ప్రత్యేకంగా తగిన మౌంటెడ్ సాధనాల శ్రేణిలో వ్యవసాయం గల యంత్రం RS 09/124 వ్యవసాయ పనులలో ప్రతి పనిలోను అనేక కార్యాలను నిర్వహిస్తుంది; నిరంతర సేవ మరియు తక్కువ నిర్వహణ కర్చు ద్వారా ఇది చాలా పొదుపైనది.

RS-09/124 ట్రాక్టరు-తేలికై అధిక లాభదాయకమైన వ్యవసాయం కోసం!

పేర్లు షిప్ మరియు ఇతర వివరాల కోసం వ్రాయండి:

వస్సీ ఎగ్రికల్చరల్ మెషినరీస్ (ప్రై.) లిమిటెడ్,

RS 09/124 ట్రాక్టర్లకు సోల్‌సేల్ మరియు నర్సింగ్ ఏజెంట్లు:
14/3, మథురా రోడ్, ఫరీదాబాద్, టెలిఫోన్: 234 & 433 (బదర్పూర్) గ్రాంలు: కిసాన్‌సేవ

ట్రాన్స్‌పోర్ట్ మెషినెస్ ఎక్స్‌పోర్ట్-ఇంపోర్ట్ జిడిఆర్ వారిచే ఎగుమతి చేయబడింది మరియు వెస్ట్ ట్రాక్టోరెస్ వర్క్స్ షోనెచ్ తయారుచేయబడినవి.

Creative Unit-102 Tel

పల్లారెడ్డి రాములుకు రెండేళ్ళ జైలుశిక్ష

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ ఏప్రిల్ 11

పల్లారెడ్డి పటణ కాంగ్రెస్ నేత అంకం రాములు అనేవ్యక్తికి నిజామాబాద్ సెషన్స్ జడ్జ్ భారత శిక్షాస్మృతిలోని 304వ సెక్షన్ క్రింద రెండుసంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

పానిక్యూవన్ కథనం ప్రకారం నిందితుడు తన భార్యతో అక్రమ సంబంధం తలిగి ఉన్నట్లు భావిస్తున్న ఓబయ్యపై దౌర్జన్యం జరిపి, తీవ్రంగా గాయపరిచాడు. కిష్టయ్య మరునాడు మరణించాడు. రాములు స్వయంగా పోలీసులకు లొంగిపోయి, తన నేరాన్ని ఒప్పుకుంటూ వాఙ్మూలం యిచ్చాడని ప్రానిక్యూషన్‌లో వివరించారు.

నాగర్ కర్నూల్ ఎన్. జి. ఓ. ల సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

నాగర్‌కర్నూల్ ఏప్రిల్ 11

నాగర్‌కర్నూల్ ఎన్ జి ఓ ల సంఘ కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీయుతులు ఎస్ శంకరరావు (అధ్యక్షుడు) జి రామనాథం (సంయుక్తాధ్యక్షుడు) కురుమయ్య జి రఘునందన్ (ఉపాధ్యక్షులు) టి బాలరాజ్ (ప్రధాన కార్యదర్శి) ఎస్ కె మొహియుద్దీన్ (కోశాధికారి) బి కవయ్య (ఆర్గనైజింగ్ కార్యదర్శి) బి బాలరాజు (ఆఫీస్ సెక్రటరీ) శ్రీమతి రావు, జి నాగేంద్రం (సంయుక్త కార్యదర్శులు) టి నిరంజన్ సి వెంకటరెడ్డి (జిల్లామండలి సభ్యులు) కె లక్ష్మయ్య రంగస్వామి ఆంజోజనార్దన రెడ్డి జాన్‌బార్డ్ పులారెడ్డి జె విష్ణుమూర్తి (కార్యనిర్వాహక సభ్యులు)).

మాస్కోలో గత నెల 27వ తేదీనాడు శ్రీమతి సుమతీ కౌశల్ నృత్యప్రదర్శన ఇచ్చిన తర్వాత స్థానిక కళాభిమానులు ఆమెను ప్రశంసిస్తున్న దృశ్యం

ఇందిర ప్రతిష్ఠను పెంచడానికి మైసూర్ ప్రయోజనాల త్యాగం

ఆంధ్రకుతుంగభద్రనీరువదలడంపై పాటిల్ వ్యాఖ్య

బెంగుళూరు, ఏప్రిల్ 11 (పి టి ఐ)

తుంగభద్ర నుండి ఆంధ్రప్రదేశ్‌కు ఏ నందల కన్నా ఎక్కువ నీటిని విడుదల చేయడానికి మైసూరు ప్రభుత్వం అంగీకరించడం ద్వారా, మైసూర్‌లో కాంగ్రెస్ నాయకత్వం ఏర్పడితే అది కేంద్రానికి ఉపగ్రహంగా వ్యవహరించగలదనే తమ పూర్వ అనుమానాన్ని రృవపరచినదని మాజీ ముఖ్యమంత్రి మైసూర్ ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షులైన వీరేంద్ర పాటిల్ పేర్కొన్నారు

రాజ్యసభకు ఎన్నికైన సందర్భంగా వీరేంద్ర పాటిల్‌కు మైసూర్ ప్రతిపక్ష కాంగ్రెస్ లెజిస్లేచర్ విభాగం జరిపిన అభినందన సభలో పైవిధంగా ఆయన అభిప్రాయపడినారు

ఆంధ్రప్రదేశ్‌కు నీరు ఇవ్వడమనేది సమ్యాద్భావ పూర్వకమైన చర్యలయితే ఆ నిర్ణయాన్ని మొదటే ప్రభుత్వం ఎందుకు వీసుకొనలేదని పాటిల్ ప్రశ్నించారు కేంద్రం అదేశాన్ని పాటించటం ద్వారా పదాని ఇందిర ప్రతిష్ఠను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం మైసూర్ ప్రయోజనాలను త్యాగం చేసినదని ఆయనవ్యాఖ్యానించారు

ప్రతిపాదిత హక్కులను కాపాడటానికి తాము రాజ్యసభకు వెళ్ళుతున్నామనిఆయన అన్నారు మైసూర్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను విమర్శించారు.

16వేల ఎకరాలకు మాత్రం నిజామ్‌సాగర్ నుండి నీటి సరఫరా

నిజామాబాద్ జిల్లా ఇరిగేషన్ బోర్డు సమావేశం నిర్ణయం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ ఏప్రిల్ 11

నిజామ్‌సాగర్ రిజర్వాయర్‌లో నీటి మట్టం తగిలిన నిజామ్‌సాగర్ ఆయకట్టు కూముంలో వ్యవసాయానికి అనుమతి లేకుండా నీరు వాడుకోవడం మొదలైన విషయాలపై నిజామాబాద్‌జిల్లా నీటి పారుదల వివరాల బోర్డు సమావేశంలో గత బుధవారంనాడు చర్చ జరిపారు

జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్ కె. నురొయా అధ్యక్షతన జరిగిన బోర్డు సమావేశానికి సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ విఠల్ రావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీసుదర్శనంరావు వ్యవసాయాశాఖ డిప్యూటీ డైరక్టరు ఇతర అధికారులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, ఎడాయతీసమితి అధ్యక్షులు, పార్లమెంటు సభ్యుడు, శాసన సభ్యులు హాజరైనారు

ప్రాజెక్టు ఆయకట్టుకింద 16వేల ఎకరాలకు మాత్రమే నీటి సరఫరాకు అనుమతించినట్టు అధికారికంగా తెలిపారు మరి 19వేల ఎకరాలను అనుమతి లేకుండా పొగుచేస్తున్నట్టు పేర్కొన్నారు

అధికారికంగా అనుమతించిన 16వేల ఎకరాలకు మాత్రమే నిజామ్‌సాగర్ నుండి నీటి సరఫరా జరపాలని తీర్మానించారు

నెలాఖరున భారత జి. డి. ఆర్ మైత్రీ సంఘ మహాసభలు

హైదరాబాద్, ఏప్రిల్ 11 (యు. ఎన్. ఐ)

భారత-జిడిఆర్ మైత్రీ సంఘం ద్విదశ మహాసభలను ఈ నెల 29 వ తేదీ నాడు జిడిఆర్ కాన్సుల్ జనరల్ నగరంలో ప్రారంభోత్సవం చేస్తారు.

జి. డి. ఆర్ కు భారత ప్రభుత్వం పూర్తి వరిగిజన ఇవ్వాలనే అంశం కూడా ఈ సభలలో చర్చకు వస్తుంది పార్లమెంట్ సభ్యుడు శ్రీ కె శ్రీనివాసరావు అధ్యక్షుడుగా రాష్ట్రమంతులు శ్రీయుతులు నరసారెడ్డి రామారావు పోషకులుగా ఒక ఆహ్వాన సంఘం ఏర్పాటైనది శ్రీమతి రోజామిత్రి, శ్రీయుతులు దుర్గాప్రసాదరావు, కె యల్. మహేంద్ర, సయ్యద్‌రహమత్‌అలీ, అన్నం విశ్వనాథరావు ఉపాధ్యక్షులు ఈశ్వరరావు ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. రామచంద్ర, జి జి కృష్ణమూర్తి మార్కండేయరావు కార్యదర్శులు

ఈ మహాసభల సందర్భంలో ఒక ప్రదర్శన జరుగుతుంది. గోష్ఠి జరుగుతుంది.

బీహార్ అసెంబ్లీలో రాజ్‌నారాయణ్ వర్గం పార్టీ ఆదేశం ఉల్లంఘన

పాట్నా, ఏప్రిల్ 11 (యు ఎన్ ఐ)

బీహార్ విధానసభలో రాజ్‌నారాయణ్ వర్గానికి చెందిన ఎనిమిదిమంది సోషలిస్టు పార్టీ సభ్యులు పార్టీ ఆదేశాన్ని ధిక్కరించి తమపార్టీ అభ్యర్థికాని గులామ్ సర్వర్‌కు ఓటు వేశారు

318 స్థానాలుకల బీహార్ విధానసభలో సోషలిస్టు పార్టీ సంఖ్యాబలం 34. తమపార్టీ అధికార అభ్యర్థి కమలాదేవికి 28మొదటి ప్రాధాన్యత ఓట్లను. రెండవ అభ్యర్థి రామ్ దయాల్‌సింగ్ 11 మొదటి ప్రాధాన్యం ఓటును అలాట్ చేయగా శ్రీమతి కమలాదేవికి 26ఓట్లు సింగ్‌కు ఆరు ఓటు మాత్రమే వచ్చాయి రాజ్‌నారాయణ్ వర్గం బలపరచిన అభ్యర్థి స్థానానికి దీనవ తిక సంపాదకుడయిన గులామ్ సర్వర్‌కు ఎనిమిది మొదటి ప్రాధాన్యం ఓట్లు వచ్చాయి. పోటీ నుండి విరమించుకున్న పార్టీ నాలుగవ అభ్యర్థి అంబికారాయ్‌కు ఒక ఓటు వచ్చినది

సిరిపురం గ్రామంలో మద్య నిషేధ వారోత్సవాలు

సిరిపురం, ఏప్రిల్ 11

ఇమ్మడిజిల్లా, మధిర తాలూకా, సిరిపురం గ్రామంలో ఈ నెల 6 నుండి మద్య నిషేధ వారోత్సవాలను నిర్వహించారు.

ప్రబోధ గీతాలు ఆలపిస్తూ విద్యార్థులు ఉపాధ్యాయులు ఊరేగింపు జరిపారు. మొదటి రోజున ఏర్పాటయిన బహిరంగ సభకు సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ ప్రభావరెడ్డి అధ్యక్షతన వహించారు.

నర్వోదయ నాయకుడు శ్రీ ఉమ్మెత్తల శేషయ్య రాష్ట్రీ మద్యనిషేధ సంఘ కార్యదర్శి శ్రీ జి. మానిక్యారావు, శ్రీ కనకయ్యశాస్త్రి తదితరులు ప్రసంగించారు.

ఆ తర్వాత, మనం మారాలి, అనే నాటికను ప్రదర్శించారు

గుండె జబ్బును ముందే తెలిపే కంప్యూటర్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (పి టి ఐ)

కంప్యూటర్లు తొలుత ఎర్రిశమలలో ఉత్పత్తి వ్యయం తగ్గించడానికి తోడ్పడ్డాయి. ఆ తరువాత మానవుని చంద్రమండలం యాత్రకు ఉపకరించినవి ఇక ఇప్పుడు రోగ నిర్ణయాలను ముందే గ్రహించి తెలపడంద్వారా వైద్యరంగంలోకూడా ఎలక్ట్రానిక్ కంప్యూటర్లు విముఖసానం సంపాదిస్తున్నాయి

రోగి ఆరోగ్యం తెలుసుకోవడానికి ఎప్పటికంటే అనువ తులలో వాడని వాడుతున్నారు. అయితే ఇటీవల ఎలక్ట్రానిక్ కంప్యూటర్ వాడకంలో సాపర విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞులు మరోఅడుగు ముందుకు వేసారు. హృద్రోగపుంజకాలను ముందే గ్రహించడానికి ఉపకరించే కంప్యూటరును ఆ శాస్త్రజ్ఞులు రూపొందించారు.

షామీర్‌పేటకునక్కవాగు మళ్లింపునకై అభ్యర్థన

మంత్రి రాజారాంకు మెమొరాండం సమర్పణ

హైదరాబాద్, ఏప్రిల్ 11

మేడ్చల్ తాలూకా షామీర్‌పేట గ్రామానికి 20మైళ్ళ దూరానగల నక్కవాగును షామీర్‌పేట చెరువుకు మళ్ళించాలని ఆ గ్రామం సర్పంచు శ్రీ రామచరెడ్డి ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

రాష్ట్ర దేవాదాయ మంత్రి శ్రీ జి రాజారాంకు ఇటీవల అలంపూర్‌లో సన్మానం జరిగిన సందర్భంలో శ్రీ రాఘవరెడ్డి మంత్రికి ఈ విషయంలో ఒక మెమొరాండం సమర్పించారు.

అల్వాబాద్, మల్కాపేట్, షామీర్‌పేట, బాలాగూడెం పోర్నాల, బొమ్మరాసిపేట, జగంగూడెం, సంచనపోలు, కాశారము, ఆదరాసుపల్లి, ఉద్దెమర్రి గ్రామస్థుల పక్షాన మంత్రికి మెమొరాండం అందజేశారు.

షామీర్‌పేట చెరువు కేవలం వర్షపు నీటితోనే నిండడం అసాధ్యం కనుక ప్రస్తుతం ఈ చెరువు కింద ఉన్న సారవంతమైన భూములకు నీటి సరఫరా జరాలంటే నక్కవాగును దీనికి మళ్ళించవలసిన అవశ్యకత ఉన్నదని మెమొరాండంలో కోరారు.

నిజాంరాబాదు దేవాదాయ సహకార సంఘం ఏర్పాటు జరిగిన ఈ సన్మాన సభకు విధాన పరిషత్ సభ్యుడు శ్రీ వెంకటరామారెడ్డి, మేడ్చల్ సమితి అధ్యక్షుడు శ్రీ వీరారెడ్డి, తదితరులు హాజరయ్యారు

సమాచారమాధ్యమాలు శ్రీ సాయిలు అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ సత్యయ్య సన్మాన పత్రం చదివారు. దేవాదాయ కార్మికులకు మరిమగ్గాలు కేటాయించాలని శ్రీ కూచయ్య ప్రభుత్వాన్ని కోరారు.

పారిపోయిన పాక్ యుద్ధ ఖైదీలు తిరిగి అరెస్టు

బాట్నాలు, ఏప్రిల్ 11 (యు.ఎన్ ఐ)

నిర్బంధం నుండి తప్పించుకుపోయిన ఇద్దరు పాక్ యుద్ధ ఖైదీలను నేపాల్ అధికారులు నిన్న తిరిగి అరెస్టు చేసారు

జైలు కిటికీకడ్డీలను తొలగించి ఏప్రిల్ 7వ తేదీ నాడు వారిద్దరూ ఇక్కడి నుండి పారిపోయారు. రైలు నిర్మించిన బాట్మాండు కోర్టు-కోర్టు సమీపాన వారు తిరిగి అరెస్టయినారు దీనివలన వారు చెన్నా పారిపోవడానికి యత్నించినట్టు తెలుస్తున్నది.

భారతదేశం నుండి తప్పించుకుపోయిన ఆ యుద్ధ ఖైదీలను ఫిబ్రవరి 16వ తేదీన నేపాలులో నిర్బంధించారు.

నిజామాబాద్ ఆస్పత్రిలో హెచ్చు సౌకర్యాలకై రామగోపాలరెడ్డి విజ్ఞప్తి

ముఖ్యమంత్రికి లేఖ

హైదరాబాద్, ఏప్రిల్ 11

నిజామాబాద్‌జిలా హెడ్ క్వార్టర్స్‌ఆసుపత్రిలో సౌకర్యాలను పెరుగువరచడానికి ఆరు నూతనపనులు చేసారు నిజామాబాద్‌నుండి ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు శ్రీ ఎం రామగోపాలరెడ్డి ముఖ్యమంత్రి శ్రీ వి వి నరసింహారావుకు ఒక లేఖ వ్రాసారు నిజామాబాద్ ఆసుపత్రిలో పడకల సంఖ్య జిల్లాలో వలల సంఖ్యకు అవసరాలకు అనుగుణంగా లేదని ఆయన అన్నారు.

రెండు వందల పడకలుగల యీ ఆసుపత్రిలో కదలడానికి కూడా జాగాలేదని వసతి సౌకర్యాలు మెరుగువరచడానికి కొత్త భవనాలు నిర్మించాలి 150 పడకలు గల ఖమ్మం ఆసుపత్రిలో 17 మంది డాక్టర్లు ఉండగా నిజామాబాద్‌లో 12 మందిడాక్టర్లే ఉన్నారు వని ఒత్తిడినిబట్టి డాక్టర్లతోపాటు ఇతర సిబ్బందికి సంఖ్య కూడా పెంచాలి వైద్య కళాశాల ఏర్పాటు ప్రతిపాదనను కార్యరూపంలో పెట్టాలి 40 పడకలతో క్షయ వార్డును మంజూరు చేసారు. దానిని వంద పడకలు గల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి వీలుగా దానిని మల్లారం దగ్గర ఏర్పాటుచేయాలి. అక్కడ ప్రభుత్వభూములు, భవనాలుకూడాఉన్నాయి నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉన్న ఖాళీ స్థలాలను వైద్యశాల సేకరించి కొత్త భవనాలు నిర్మించాలి ఆధునిక పరికరాలు, సిబ్బందికి హాస్టల్ సౌకర్యం సమకూర్చాలని ఆయన సూచించారు

గగన్‌మహల్‌లో హనుమత్ జయంతి

హైదరాబాద్ ఏప్రిల్ 11

గగన్‌మహల్ సంఘం ఆధ్వర్యాన ఇటీవల హనుమత్ జయంత్యుత్సవం జయప్రదంగా జరిగినది ఉదయం పూజలతోపాటు రాత్రి శ్రీపాలడుగు భాగయ్య బృందం బుర్రకథ చెప్పారు ఎస్ శంకర్‌రావు సితార్ వాద్య గోష్ఠి జరిపారు సంకీర్తనం, హాస్యం నాట్యం కార్యక్రమాలు జరిగాయి. పేదలకు అన్నదానం చేశారు.

డాక్టర్ చౌహాన్
జి. డి. రాజ్‌పూత్‌ను సంప్రదించండి

48 సంవత్సరాలు, పవంత ఖ్యాతిగాంచిన వైద్యులు(గవర్నమెంట్ రిజిస్టర్డు స్త్రీ పురుషుల అంతరంగిక ఖ్యాతుల చికిత్సలో నిపుణులు మూత్రపిండాలకి శాస్త్రీయమైన చికిత్సపొందండి సమయాలు ఉ॥ 8 నుంచి మ॥ 1-00 వరకు 4-00 నుంచి రాత్రి 8 గంటలవరకు మేనేజరును కలవండి

కుల్దీప్ మెడికల్ హాల్
Estd: 1947
మక్కి రంజాపూరోడ్ మొజంజాహి మార్కెట్ వద్ద సిమిలర్ బర్డ్స్ ఎదుట హైదరాబాద్, ఫోన్: 52237.

తిలక్ రోడ్, బొగ్గులకుంటలో
ఆంధ్రసారస్వత పరిషత్ ఎదుట
ఆఖరు వేలం

పత్రాలు నెం: 4-1-1006 పూర్తి సౌకర్యాలతోవున్నది. ఇందిని విడిగా కాని లేదా లాట్‌లోగాని వేలం వేయబడును.
ఆదివారం 16-4-72 ఉదయం10-00 గంటలకు స్థానికంలో
జనతా ఆక్షనీర్స్
బడీచౌడిరోడ్; సులాన్‌బజార్;
హైదరాబాద్ - ఫోన్; 45872
(Khan & Sons)

రెడీ స్టాకు
పాలపొడి
• స్కిమ్ పాలపొడి
• స్పే ప్రాసెస్
• అదనపు గ్రేడ్ రకం
• కొత్త నరుకు
• పరిమితమైన తరం లభిస్తుంది
సంప్రదించండి:
దీపక్ ట్రేడింగ్ కార్పొరేషన్
95-ఎన్ ఐరూబామార్, గ్రాంట్‌రోడ్, బాంబే-7.
ఫోను: 386049, 388094 టెలెక్స్ బాంబే
ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రమే.
("Advance")

అమ్మకం
నిజాంరాబాద్, న్యూబోయ్‌గూడ టింబర్ మార్కెట్‌లో చుట్టూ పహారీతో కలిగి ప్రదేశంలోవున్న 2064 చ గజముల విస్తీర్ణంగలపాటు దీనిలో 80అ॥ × 40అ॥ షెడ్. ఆఫీసు గదులు స్టోర్ గది వాచీదార్ గది గోడౌన్ నలా బావి, విద్యుత్ వసతులుకలిగి సామిల్స్‌లో టి.ఎం.ఆర్ డిపోకు గాని ప్యాకింగ్‌కుగాని దాల్ మండీకగాని. ఆయిల్ మిల్స్‌కుగాని తగియున్నది అభిలాషగలవారు: ఉదయం 11-00 నుండి 6-00 గంటలవరకు ఫోన్: 72168 లేదా ఉదయం 7-00 నుండి 10-00 గంటల వరకు ఫోన్: 75068 లోగాని సంప్రదించవచ్చును

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీసు
10-2-2 ఎసిగార్డ్స్, హైదరాబాద్.
అమ్మకం ప్రకటన
మెస్ ఒజా అండ్ గ్రామ్‌స్టాక్స్ ప్రతి మంగళవారం టెండర్‌ద్వారా అమ్మకానికి యీ రీజన్‌లో లభిస్తాయి.
అభిలాషగల పార్టీలు, రీజినల్ లేదా జిల్లా అధికారిని సంప్రదించి టెండర్ ఫారాలు స్టాక్ వివరాలు అమ్మకం నియమ నిబంధనలు పొందవచ్చును
సీనియర్ రీజినల్ మేనేజర్

పెండ్లికుమారులు ధరించుటకు. మామూలుగా ధరించుటకు
అద్భుతమైన నమూనాలు
గ్వాలియర్ * డి. సి. ఎమ్ * మోడెల్లా
రేమాండ్ * దినేష్ * డిగ్‌జామ్
సరసమైన ధరలకు
TEREX Shopping Centre
అబిడ్‌రోడ్, హైదరాబాద్
ఫోన్: 53092
(A. A.)



డెట్ డెటర్జెంట్ శక్తితో నిండినది

డెట్ డెటర్జెంట్ ఉతికే బిళ్ల
సబ్బు కంటె 50% ఎక్కువ బట్టలను ఎక్కువ తెల్లగా ఉతుకుతుంది
—మంచి నీళ్లు లేక ఉప్పు నీళ్లతో

కావలెను
వెంటనే నియామకమునకు నిపుణులైన వడ్రంగులు కావలెను.
సంప్రదించండి:
టైమెక్స్ ఇండస్ట్రీస్
8-3-822/41 కుత్బిగూడ
హైదరాబాద్
(H.A.)

టార్పాలిన్స్
అన్నిరకాల వాటర్ ప్రూఫ్ ఉత్పత్తులకు టార్పాలిన్స్ కాన్వాస్, హెచ్ సి యన్ బూట్, పేపర్లు. ప్యాకింగ్ వస్తువులు
సంప్రదించండి:
క్లాస్ కార్పొరేషన్
జి పి ఓ. బాక్స్ నెం. 242,
బాంబే-1
ఏ అంట్లు కావలెను

కోల్పోయిన బలాన్ని తిరిగి పొందండి
ఏవిధముగానైనను మీరు మీ బలమును కోల్పోయినటయితే సిరాకు చెందకండి



భారతదేశములో పేరు పొందిన స్త్రీ పురుషులలో గములలో 20 సంవత్సరముల అనుభవమున్న డాక్టర్ యం హెచ్ బోఖరీ గారితోసంప్రదించండి పోయిన బలమును గ్యారంటీగా తిరిగి పొందుదురు వేళలు. ఉ॥ 9 గం. నుండి 1 గం సా॥ 4 గం. నుండి 9 గం
బోఖర్ డిస్పెన్సరీ
మొదటి అంతస్తు, దీపక్ మహల్
నారాయణగూడ, హైదరాబాద్
(Khan & Sons)

వాణిజ్యసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ
11-4-72

తెలంగాణ	94-00	100-00
దప	76-00	84-00
పత్తి	62-00	68-00
వరుపు	246-00	250-00
కందులు	100-00	115-00
ఎర్రకందులు విన్నవి	100-00	105-00
పెసలు	150-00	160-00
మినుములు	170-00	180-00
శనగలు	105-00	108-00
ఆలవిత	68-00	70-00
తలము	98-00	150-00
నువ్వులు	70-00	75-00
తెడలు	80-00	82-00
ముక్కలొన్నలు	75-00	78-00
మిర్చి	250-00	600-00
చింతపండు	100-00	150-00
ఎలిగడ	45-00	65-00
ఉలిగడ	18-00	23-00
గోధుమలు	85-00	110-00
తుమ్మలు	90-00	94-00
తుప్పులు	260-00	265-00
ఇతాతి పట్టుకులు పెద్దవి	195-00	196-00
అముదాలు	114-00	115-00
పెద్ద కిందివప్పు	165-00	172-00
చిన్న కిందివప్పు	150-00	161-00
మీనవ వప్పు	268-00	273-00
సిరిగ వప్పు	210-00	225-0
శనగ వప్పు	180-00	182-00
సిరిశనగ వప్పు	210-00	220-00
దనియాలు	150-00	175-00
ఇతాతిరాయి	90-00	110-00
కొత్త పొంగలు	180-00	140-00
పాత పొంగలు	165-00	175-00

భారీ రక్షణ సామగ్రికి రష్యాపై ఆధారపడ్డామనే అభిప్రాయం నిరాధారం

రాజ్యసభలో మంత్రి వి. సి. శుక్లా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (పి టి ఐ)

రక్షణ అవసరాలలో భారీసామగ్రికోసం పూర్తిగా సోవియట్ యూనియన్‌పై ఆధారపడి ఉన్నదనే జనసంఘ్ నాయకుల అభిప్రాయం పూర్తిగా తప్పైదమని నేడు రాజ్యసభలో రక్షణ వ్యవకారాల ఉపమంత్రి శ్రీ వి. సి. శుక్లా అన్నారు.

శ్రీ కె పి మాథూర్ (జనసంఘ్) ప్రశ్నకు సమాధానమిస్తూ "మిగ్" యుద్ధ విమానాల నిర్మాణానికి భారతదేశం సోవియట్ సాంకేతిక సహాయం స్వీకరించిన విషయం వాస్తవమేనని శ్రీ శుక్లా చెప్పారు. సోవియట్ యూనియన్‌నుండి సాంకేతిక సహాయం ఉన్నప్పటికీ భారత దేశం స్వయంగా మరింత సామర్థ్యమైన మిగ్ విమానాలనుకూడా నిర్మిస్తున్నది భారీ రక్షణ సామగ్రి అవసరాలకు సోవియట్ యూనియన్‌పై ఆధారపడి ఉన్నామని అన్యాపదేశంగా చేసిన సూచన పూర్తిగా తప్పైదమని శ్రీ శుక్లా చెప్పారు

చిన్నతరహా, మధ్యతరహా అయుధాలు, బాటికి అవసరమైన మందుగుండు సామగ్రి ఉత్పత్తిలో భారత దేశం స్వయం సమృద్ధి సాధించినదని మంత్రి అంతకుముందు శ్రీ ప్రేమమనోహర్ (జనసంఘ్) ప్రశ్నకు సమాధానంలో తెలియజేశారు

మారిన పరిస్థితుల దృష్ట్యా అణుశక్తి విధానాన్ని మార్చుకొని, అణ్వస్త్రాలను తయారుచేసే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నదా అని శ్రీ ప్రేమ మనోహర్ ప్రశ్నించగా, అణుబాంబులను తయారు చేయరాదన్నదే ప్రభుత్వ విధానమని శ్రీ శుక్లా జవాబు చెప్పారు.

వ్యాధి తగ్గిస్తానని బాలిక ప్రాణాలు తీసిన మాంత్రికుని అరెస్టు

అమృతసర్, ఏప్రిల్ 11 (పి టి ఐ)

వ్యాధి తగ్గిస్తానని చెప్పి ఒక బాలిక ప్రాణాలుతీసిన మాంత్రికుని, అతని శిష్యుని కూడా పోలీసులు అరెస్టు చేసారు.

ఆరు నెలలుగా వ్యాధి గస్తురాలైన ఆ బాలికను చికిత్స చేయించే నిమిత్తం ఆమె సోదరులు గతరాత్రి మాంత్రికుని వద్దకు తీసుకు వెళ్ళారు.

ఆ బాలిక జుట్టు పట్టుకునోళ్ళకణమంతా వట్కారుతో స్పృహతప్పేవరకూ కొట్టారు మరుసటి ఉదయం రావలసినదని ఆయన బంధువులకు చెప్పారు

వాడు తిరిగి వచ్చేసరికల్లా ఆ బాలిక శవమే కనిపించినది. ఆమె శరీరంపై వన్నెండు చోట కాలిన గాయాలు, పుళ్ళు ఉన్నాయి.. పోలీసులు ఇంకా దర్యాప్తు జరుపుతున్నారు.



విద్యార్థుల యువకుల సాంస్కృతిక సంబంధాల లీగ్ సమావేశం రిట్జ్ హోటల్‌లో జరిగినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ వి. వి. నరసింహారావు ప్రసంగిస్తున్న దృశ్య చిత్రంలో మంత్రులు శ్రీయుతులు బాట్టం శ్రీరామమూర్తి, ఎ. మదన్‌మోహన్ కూడా ఉన్నారు

పార్లమెంటరీ సంప్రదాయాలు పాటించండి

రాజ్యాంగ పరిషత్తులో సభ్యులకు ముజీబ్ విజ్ఞప్తి

ఢాకా, ఏప్రిల్ 11 (పిటిఐ)

రాజ్యాంగపరిషత్తు చర్చలలో పాలుపంచుకున్నవారు సభాకార్యక్రమం నియమావళిని కచ్చితంగా పాటించాలని ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ బంగ్లాదేశ్ రాజ్యాంగ పరిషత్తులో సభ్యులకు నేడు విజ్ఞప్తి చేసారు

మనం పార్లమెంటరీ సంప్రదాయాలకు కట్టుబడి ఉండాలి అయితే వాటిని శీఘ్రగా గమనిస్తున్న రాజ్యాంగ పరిషత్తులో కార్యక్రమం సక్రమ నిర్వహణలో మనం ఆదర్శప్రాయులుగా వ్యవహరించాలి 1958 సంవత్సరంనుండి పార్లమెంటరీ వ్యవస్థ పూర్తిగా లేకపోవడంతో ఆ పద్ధతులన్నీ మరచిపోయాము అని షేక్ ముజిబుర్ రహమాన్ తమ వ్యాఖ్యలలో చెప్పారు

ఘోరీ యెత్తుగ దీపారీ ముస్లిమ్‌ల వలస వార్తలు నిరాధారం

పార్లమెంటుఉభయసభలలో ప్రభుత్వంస్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (పిటిఐ)

బంగ్లాదేశ్ నుండి బెంగాలీయేతరులు వస్తున్న సంఘటనలు చదురుమదురుగా ఉన్నప్పటికీ ఘోరీ యెత్తిన వారు మన దేశంలో ప్రవేశిస్తున్నారనేది వాస్తవంకాదని పార్లమెంటుకు నేడు ప్రభుత్వం తెలిపింది

బంగ్లాదేశ్ నుండి వస్తున్న బెంగాలీయేతరుల సంఖ్య పెరుగుతున్నదనే మాట సరికాదనీ, గత ఒక సంవత్సరంలోనూ వెళ్ళిపోవడం వారి సంఖ్య సుమారు రెండు వేలు మాత్రమేనని, వారిలో 600 మంది తిరిగి వెళ్ళిపోయారు కూడాననీ లోక్ సభలో శ్రీ కె. సి. పంత్, రాజ్య సభలో శ్రీ మిర్జా చెప్పారు

పార్లమెంటు ఉభయ సభలలోనూ ఆ ప్రస్తావనలరాగా హోమ్ శాఖ మంత్రులు పై విధంగా చెప్పారు

సరిహద్దుల ఆవలి నుండి అనుమతి లేకుండా ఎవరూ మన దేశంలో ప్రవేశించకుండా నిరోధించడానికి చర్యలు గైకొన్నామనీ, సరిహద్దులలోని అధికారులు అప్రమత్తంగా ఉన్నారనీ వారు హామీ ఇచ్చారు.

లోక్‌సభలో జనసంఘ్ నాయకుడు వాజ్‌పేయికీ, కొంతమంది కాంగ్రెస్ సభ్యులకూ మధ్యగతి వచ్చాగా. చంబలిగిం పీహారీమునిపు లను రక్షించండి' అనేనినదాన్ను పాట్నాలో జనసంఘ్ వారే అరపారని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శంకర్‌దయాళ్‌సింగ్ ఆరోపించారు

ఆ సదస్సులో ఆమోదించిన తీర్మానంలోని కొన్ని భాగాలను మంత్రి చదివి వినిపిస్తున్నప్పుడు రాజ్యసభలో కొంతమంది సభ్యులు "సిగ్గుచేటు, సిగ్గుచేటు"అని అరిచారు

కోపోద్రిక్త స్వరంలో శ్రీ వాజపేయి వారి అరోపణలను ఖండించారు.

పీఠికలలో జరిగిన ఆ సదస్సులో ప్రతిపక్ష కాంగ్రెస్, పోషలిస్ట్ పార్టీ, మార్క్సిస్ట్ పార్టీల ప్రతినిధులు హాజరైనారని రాజ్య సభలో శ్రీ మిర్జా తెలిపారు.

ఓహారీ ముస్లిమ్‌లు తదితర అల్పసంఖ్యాక వర్గాల ప్రజల రక్షణకు బంగ్లాదేశ్ ప్రభుత్వం పటిల చర్యలూ గైకొన్నదని ఆయన చెప్పారు

నిశ్చితమైన ఆరోగ్యం
ద్రాక్షోవిన్
స్పెషల్‌తో

ఆరోగ్యాన్ని నెల్లు తీసుకోవడము ద్రాక్షోవిన్ స్పెషల్ కన్న అత్యుత్తమమైనది లేదు.
ద్రాక్షోవిన్ ఆకలిని పుట్టించును, శక్తిని వృద్ధి చేయును, శక్తి నిస్తుంది, నుస్థితిని పెంపొందింపజేయును.
ద్రాక్షోవిన్ స్పెషల్ యొక్క ప్రతి గ్రుక్కలోను ఆరోగ్యముంది.

ధూతపాపేశ్వర్
ఇండస్ట్రీస్ లిమిటెడ్,
పన్వేల్, బొంబాయి.

Ratan Batra/D1-D/Tel/05

జూనియర్ ఇంజనీర్ల రిటైంచిమెంట్ నిలిపివేత

ఇరిగేషన్ మంత్రి నరసారెడ్డి వెల్లడి

(ఆంధ్రభూమి వతినిది)

విశాఖపట్నం, ఏప్రిల్ 11

ఇంజనీర్లను ఇప్పట్లో రిటైంచ్ చేయబోమని రాష్ట్ర ఇరిగేషన్ వసరుల శాఖ మంత్రి శ్రీ పి నరసారెడ్డి దిగువ సీలేరు ప్రాజెక్టు స్థలంలో ఆంధ్ర వర్క్ ఇంజనీర్ ఆఫీసర్స్ అసోసియేషన్ 15వ వార్షిక మహాసభలో హామీ ఇచ్చారు

600 మంది జూనియర్ ఇంజనీర్లను రిటైంచ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినదనీ, అయితే రెండు నెలల వరకు అగాలని తర్వాత నిర్ణయించినదని ఈ లోగా కేంద్రం నుండి అదనపు నిధుల సంపాదన కోసం యత్నించదలచినదని అయిన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ వ్యవహారాల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయదలచినదని మంత్రి చెప్పడంతో దానివల్ల ఇంజనీర్లకు సహాయం లభిస్తుందని అన్నారు

ఆంధ్ర, తెలంగాణా ప్రాంత ఇంజనీర్లు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో తమ సమస్యలు పరిష్కరించుకోవాలని వారికి తోడ్పడగలనని మంత్రి చెప్పడంతో సభ్యులు హర్షధ్వానాలు చేశారు

మిజోరామ్‌లో జనరల్ ఎన్నికలకై సన్నాహాలు

ఐజాల్, ఏప్రిల్ 11 (యు. ఎన్ ఐ)

ఈ నెల 18వ తేదీన జరగవలసిన ఎన్నికలను జరుపడానికి మిజోరామ్ పరిపాలనా యంత్రాంగం ఏర్పాటు చేస్తున్నది

మిజోరామ్ రాష్ట్రంలో 221 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు వాటిని 1862మంది ప్రిసైడింగ్ ఆఫీసర్ పోలింగ్ ఆఫీసర్లు నిర్వహించగలరు. ఎలక్షన్ కన్వీనర్ మైన సాయిహా దేవగిరి ప్రాంతాలకు పోలింగ్ సిబ్బంది వచ్చే వారం ప్రారంభంలోనే బయలుదేరి వెళ్తుంది. నాలుగు రోజులు వారు ప్రయాణమై కాని తమ పోలింగ్ కేంద్రాలకు చేరగలరు

ఓట్లు లెక్కించే ఈ నెల 20వ తేదీన మొదలగుతుంది బ్యాలెట్ పెట్టెలను హెలికాప్టర్‌ద్వారా ఓట్ల లెక్కింపు కేంద్రాలకు చేరుస్తారు మిజోరామ్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 155036 వీరిలో 108393 మంది ఐజాల్ సదరన్ డివిజన్‌లోను 46643 లుంగ్లై నార్తు డివిజన్‌లోను ఉన్నారు

సర్క్యులేషన్‌నుబట్టి దినపత్రికలకు న్యూస్‌ప్రింట్ కోటా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (పిటిఐ)

ఈ సంవత్సరం జనవరి నెలలో దినపత్రికలపై ప్రవేశపెట్టిన పదిపేసాల పరిమితిని 1972-73 సంవత్సరంలో కూడా కొనసాగిస్తున్నారు న్యూస్‌ప్రింట్ కేటాయింపులో యీ విషయం పరిగణనలో ఉంచుతారు

కేంద్ర సమాచారమంత్రి శ్రీమతి నందినీ శతపథి నేడు పార్లమెంట్‌కు యీ వివరాలను సమర్పించారు. వార్తాపత్రికల సర్క్యులేషనును బట్టి న్యూస్‌ప్రింట్ కేటాయిస్తారు 1970-71 సంవత్సరం లేదా 1971-72 సంవత్సరంలో సర్క్యులేషన్ పాతపద్ధతిగా (తక్కువ ఉన్న సంవత్సరపు లెక్కల ప్రకారం) న్యూస్‌ప్రింట్ కేటాయిస్తారు

పత్రికల సర్క్యులేషన్ పెంచుకోవడానికి కూడా కొంత అవకాశం కల్పించారు.

పచ్చేనెలనుండి దక్షిణాది రైళ్ళ వేగం హెచ్చింపు

మద్రాసు, ఏప్రిల్ 11

రాజధాని ఎక్స్‌ప్రెస్ తర్వాత మన దేశంలో అత్యధిక వేగంతో ప్రయాణించే రైలు బృందావన్ ఎక్స్‌ప్రెస్ అవుతుంది మైసూరు ఒకటవ తేదీనుండి దీని వేగం పెంచుతున్నారు.

ఈ రైలు 3586 కిలోమీటర్ల దూరాన్ని ఐదు గంటలలో ప్రయాణిస్తుంది గంటకు సగటున 71 కిలోమీటర్ల వేగంతో పోతుంది రాజధానిఎక్స్‌ప్రెస్ వేగం 61 కిలోమీటరు

ఈ విషయాలు తెల్పుతూ దక్షిణ రైల్వే ఆపరేటింగ్ సూపరింటెండెంట్ మే ఒకటవ తేదీనుండి మద్రాసు బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌తోపాటు, హైదరాబాద్-మద్రాసు ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ-మద్రాసు ఎక్స్‌ప్రెస్ వేగాన్ని కూడా హెచ్చిస్తున్నారు తెలిపారు

వారంవారం నడిచే సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణీకులు లేనందున మే ఒకటినుండి దానిని మానివేస్తున్నామనికూడా చెప్పారు

శ్రీలంక వైఖరిలో అమెరికాకు అనుకూలమైన మార్పు

న్యూయార్క్, ఏప్రిల్ 11 (పిటిఐ)

సింహళం, అమెరికా ప్రభుత్వాల సంబంధాలు గత కొన్ని నెలలుగా మెరుగు అవుతున్నాయని న్యూయార్క్ టైమ్స్ పత్రిక వ్రాసినది

పాకిస్తాన్ విచ్ఛిత్తి రష్యాతో ఇండియా ఒప్పందం అనంతరం యీ ప్రాంతంలో రష్యా అమెరికాల పాత్రలు తారుమారు అయిన తరువాత వచ్చిన ఈ మార్పులకు ఎంతో ప్రాధాన్యమున్నదని పత్రిక వ్రాసారు

సింహళ ప్రభుత్వపు విదేశీ రుణభారం తీర్చుకొనడానికి 260 లక్షల డాలర్ల సహాయంలేనిన చైనాతో సింహళం మిత్ర సంబంధాలను కొనసాగించుకుంటున్నది. చైనా అమెరికా పరస్పర సంబంధాలు మారుతున్న తరుణంలో హిందూ మహాసముద్ర ప్రాంతంలో తీరప్రాంతంలో ఉన్న దేశంగా సింహళం అంతర్జాతీయ అధికార పాత్రలు తారుమారు కాకుండా చూడాలని యత్నిస్తున్నది

హిందూమహాసముద్ర ప్రాంతాన్ని శాంతి మండలంగా ప్రకటించాలనే ప్రతిపాదనను శ్రీమతి బండారునాయకె ఉపసంహరించుకున్నారని, అప్పుడు యీ ప్రాంతంలో అధికార ప్రాబల్యం భారత రష్యా దేశాలకు అనుకూలంగా మారినదని దీనిని నివారించడానికి ఇతర అగ్రరాజ్యాలు చర్యలు గైకొనాలని అమెరికావిస్తున్నట్లు అయిన వారు అయితే యీ అంశంపై జంటర్వ్యూచేయడానికి ఆమె అంగీకరించలేదు

అమెరికా సామ్రాజ్యవాదాన్ని నిశితంగా విమర్శించే పత్రికలను సింహళ ప్రభుత్వం రేడియో పూర్తిగా మానివేసాయి

ప్రభుత్వపు పద్ధతులతో కొనసాగిన అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు ఇప్పుడికలేవు అమెరికా యుద్ధ నౌకలు చదిదప్పుడు లేకుండా సింహళ రేవులకు వచ్చి విశ్రాంతి తీసుకు పెడుతున్నాయి చైనా రిపబ్లిక్ సింహళం సంబంధాలు చెడుతున్న వార్తలు కానవస్తున్నాయినికూడా "న్యూయార్క్ టైమ్స్" వాసినది

మైసూరు మంత్రులకు పార్టీ విప్

బెంగుళూరు, ఏప్రిల్ 11 (పిటిఐ)

మైసూరు మంత్రులకు విప్ జారీచేసారు ఉభయ సభలలో ఏదో ఒక సభలో మంత్రులు హాజరు అవుతుండాలని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఈ విప్ మంత్రులను ఆదేశించారు

నగరంలో నేడు

సాయంత్రం 6 గంటలకు సులాన్ బజార్‌లోని శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో స్త్రీయువ కవితా పఠనం జరుగుతుంది విద్వాన్ శ్రీరామ లండిన్యకవి, తమిళ శ్రీరామ అప్పారావు తమ ఆంధ్ర, ఆంగ్లభాషా కవితలు వినిపిస్తారు దేవదాయ శాఖ కమిషనర్ శ్రీ కొండపల్లి వాసుదేవరావు అధ్యక్షత వహిస్తారు

Printed by K. R. Pattabhiram B.A for the Proprietor of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E., Editor Gora Sastry

నగరంలో సినిమాలు

అజంతా	...దాసాన్
గ్యామ్,	...దాసాన్
కుర	...దాసాన్
సంగం	...దాసాన్
రామకృష్ణ శిర్ ఎం.ఎం.	.. దాసాన్
దిలాద్	.. జగ్గీదాస్
ఆశోక్	...ఏక్ హసీనా దో దివానే
మనోహర్	...ఏక్ హసీనా దో దివానే
నవరంగ్	...బాంబెటు గోవా
శ్రీ	...దోరాహా
సంగీత్	...దోరాహా
కల్పన	...రాము వసాద్
ఆపా	...రాము వసాద్
స్కైలైన్	...రాము వసాద్
పాలస్	...అలమ్ అరా
లిబర్టి	...టెన్‌హార్
రీగల్	...రాజ్‌మహల్
సాగర్	...రాజ్‌మహల్
మనస్వా	...రాజ్‌మహల్
అప్సర	...రాజ్‌మహల్
భగ్యశ్రీ	...బిదలపాట్లు
బసంత్	...బిదలపాట్లు
సుదర్శన్	...కలెక్టర్ జానకి
అంజలి	...కలెక్టర్ జానకి
అలంకార్	...మటిలో మాణిక్యం
ప్రభాత్	... అమ్మమాట
వెంకటేశ్	...సంపూర్ణ రామాయణం
ప్యారడైజ్	...సంపూర్ణరామాయణం
రామకృష్ణ 70 ఎం ఎం	.. మాస్
వరదరాజ్	.. మెకో కాలహాన్
దేవోలి	చెంప్ ఎట్ ఆక్స్‌ఫోర్
	...అండ్ బ్లాక్ హెడ్స్
లిటిహాస	...కొగన్స్‌ఫ్
ఫౌజా	...7 టైమ్స్ 7
విక్రాంతి	...దువ్వన్
అమర్	...ప్రేమనగర్
దీపక్	...పలావిడుగా
కృష్ణ	...ఓకాన్తీ
రహత్	...రైతుకుటుంబం
కాలాజి	.. భారా, ఓడలు
శాంతి	...మా యింటి కోడలు
రాజేశ్వర్	.. మా యింటి కోడలు
సమీల్	...మా యింటి కోడలు

విశాఖపట్టణంలో సినిమాలు

కలంకారి	...కలెక్టర్ జానకి
ఏ తాలయి	...కథానాయకుడు
నవరంగ్	...రాతి కట్టడం
పరమేశ్వరి	... భారా ఓడలు
పూర్	.. రాజమహల్
పలక్	...బుల్లెమ్మ బుల్లోడు
రామకృష్ణ	...బందిపోటు భయంకర్
సరస్వతి	...బిదలపాట
శ్రీ	...ప్రెయిస్
జగదాంబ	...ఎయిర్‌పోర్
మనోరమ	...రూరల్
కిలామహల్	.. గుడ్
రాజశ్రీ	...సంపూర్ణ రామాయణం
పాలిష్టి	...మనసు హంగల్యం

ఆకాశవాణి

గురువారం 13-4-1972

హైదరాబాద్-ఎ
405.4 M (740 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 ఆంగ్లములో వార్తలు 6-04 మంగళధ్వని 6-10 భక్తిరంజని 6-40 సూక్తిముక్తావళి 6-45 వాద్య సంగీతం 6-55 పాడి-పంట 7-02 ఆంగ్లములో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 సంస్కృత పఠనం 7-45 లలిత సంగీతం; 8-00 హిందీలో వార్తలు 8-10 ఆంగ్లములో వార్తలు 8-20 సందర్శనపై సూర్యనారాయణమూర్తి: క్యారెనెట్ 9-00 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 12-05 చిత్రసీమ 12-20 హిందీ పాఠం 12-30 తెలుగులో వార్తలు 12-40 గృహిణుల కార్యక్రమము: 1-10 వాద్య గోష్ఠి 1-30 పాఠాల సావిత్రీదేవి 1-50 జాతావరణ సూచన, 2-00 ఆంగ్లములో వార్తలు 2-10 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5-30 జె ఎస్ డొమింగో వయొలిన్ 5-55 ప్రసార వివరాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 పాఠశాల వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6-25 వ్యవసాయదారులకు 6-50 బాలవిహార్ 7-00 అనగ అనగ: కథానికి 7-05 తెలుగులో వార్తలు 7-15 ఇలూబాకిలీ 7-30 మీరు కోరిన పాటలు 8-00 అసుకొన్నంత తెలికకాదు కథను ముగించడం ప్రసంగం 8-15 కుటుంబ నియంత్రణ కార్యక్రమము 8-45 జానపదగేయాలు 8-45 హిందీలో వార్తలు (కిదమ్మాతం) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 లయవిన్యాసం 9-50 అఖిల భారత రూపకం 10-00 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి
217.4 M (1380 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-30 వందేమాతరం 6-40 ఈశ్వరా అలా తేరేనామ్ 7-00 హిందీలో వార్తలు 7-02 విరామ సంగీతం యువవాణి 7-05 లలిత సంగీతం 7-20 పాటలోమాట పాటలోగం 7-30 నేటికాలం క్రమము 7-35 విల్మిగానే 7-45 రేడియో నాటకాలు 8-10 చిత్రసీమ 8-20 ప్రాచ్యాత్మ సంగీతం 8-50 ఉర్దూలో వార్తలు 9-00 జె ఎస్ డొమింగో: వయొలిన్ 9-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 2-00 శాస్త్రీయ సంగీత 2-10 హిందీలో వార్తలు 2-20 విల్మిగానే 2-30 శాస్త్రీయ సంగీత 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ 5-30 యువవాణి కర్ణాటక సంగీతం 5-45 చిత్రసీమ 6-05 హిందీలో వార్తలు 6-10 వివిధకార్యక్రమాలు 6-40 విల్మిగానే 7-00 హిందీలో వార్తలు 7-02 నేటి కార్యక్రమము 7-05 హిందూస్తానీ సంగీతం 7-20 భారత దర్శిని తెలుగులో చిందు కార్యక్రమము 7-50 ఈ వారం విశేషాలు 8-00 హిందీలో వార్తలు 8-02 విరామ సంగీతం 8-05 ప్రాదేశిక కార్యక్రమాలు రామకథ బంగారమే ప్రవచనం (హిందీ) 8-15 రేడియో వార్తా ప్రసారం 8-25 శాస్త్రీయ సంగీత్ 8-35 పార్లమెంటులో: నేడు 8-45 హిందీలో వార్తలు 9-00 విల్మిగానే 9-15 ఉర్దూలో వార్తలు 9-20 నెరంగ్ ఉర్దూలో కార్యక్రమం) 10-30 జనగణమన, ప్రసార సమాప్తి.



పోర్ట్‌ల్యాండ్ సిమెంట్ కంపెనీకి
దిగువ తెల్పిన వారిని
ప్రాంతీయ డిస్ట్రిబ్యూటర్లుగా
నియమించారని తెల్పుటకు సంతోషిస్తున్నారు
ఉత్పత్తి చేయువారు:
కురుకుంట సిమెంట్ ఫ్యాక్టరీ
కుటకుంట, గుల్బర్గా జిల్లా (మైసూరు రాష్ట్రం)

మెసర్స్: విఠల్‌దాస్ అండ్ కంపెని,
49ఎ, డంకన్ రోడ్,
(రోషనా ఆజాద్ రోడ్) బాంబే-4
ఫోన్: 333180, 331581.
Gram: MARBLESLAB
కేటాయించిన ప్రాంతం
గ్రేటర్ బాంబే, కొలాబ జిల్లా కలిగియున్న మహారాష్ట్ర

మెసర్స్: హరీలాల్ సంపత్ కుమార్,
332-34, కల్బాదేవిరోడ్, బాంబే-2.
ఫోను: 299748, 219820
Gram: LINWHEAT
కేటాయించిన ప్రాంతం
దిగువ తల్పిన జిల్లాలతో సహా మహారాష్ట్ర
పూనా రత్నగిరి, సతారా సంగ్లి షోలాపూర్, గోవా మొదలు.

మెసర్స్: శంకర్ మార్కంటైల్ కార్పొరేషన్
194, కల్బాదేవిరోడ్, 2వ అంతస్తు బాంబే-2
ఫోన్: 315767
Gram: KAZADEWAL
కేటాయించిన ప్రాంతం
దిగువ తల్పిన జిల్లాలతో సహా మహారాష్ట్ర, అహ్మద్‌నగర్ నాసిక్, ఔరంగాబాద్, దులియా బీడ్, పర్భని, ఉస్మానాబాద్

మెసర్స్: యూనివర్సల్ ట్రేడర్స్
73-ఎ, సెంట్రల్ ఎవెన్యూ, నాగపూర్,
(మహారాష్ట్ర) ఫోన్: 22523
Gram: NITCO. NAGPUR.
కేటాయించిన ప్రాంతం:
దిగువ తెల్పిన జిల్లాలతో సహా మహారాష్ట్ర, భండారా, బల్లార్ష, అకోల, అమరావతి, దార్వా, నాగపూర్, బండార, నాందేడ్, పర్భాని.

CCI PORTLAND CEMENT 50 BAGS TO A TONNE
NANDI BRAND CCI PORTLAND CEMENT 50 BAGS TO A TONNE
NANDI BRAND CCI PORTLAND CEMENT 50 BAGS TO A TONNE
NANDI BRAND CCI

మెసర్స్: కల్యాణ్‌దాస్ సిమెంట్‌వర్క్స్
నెహ్రూగంజ్ గుల్బర్గా, (మైసూరు-రాష్ట్రం)
కేటాయించిన ప్రాంతం:
దిగువ తల్పిన జిల్లాలలోనూ మైసూర్ రాష్ట్రం, బీజాపూర్, రాయచూర్, గుల్బర్గా, బీదర్.

మెసర్స్: చంద్ర ఎంటర్ ప్రైజెస్
చంద్ర విహార్ బిల్డింగ్
ఎవెన్యూరోడ్, బెంగుళూరు-2 ఫోన్: 22871
కేటాయించిన ప్రాంతం:
దిగువ తల్పిన జిల్లాలతో సహా మైసూర్-రాష్ట్రం, కోలారు నార్త్ కెనరా, షిమోగా, దార్వాడ్, కోలారు, బెళగాం, రాయచూరు, చిక్కమగళూర్ హాసన్ తుంకూరు మాండ్య, కోలార్, బెంగుళూరు, మైసూరు, మర్కా.

మెసర్స్: దేవేందర్ సంగ్
గుల్బర్గా, అమీర్ పేట, హైదరాబాద్-16
(ఆంధ్ర ప్రదేశ్) ఫోన్: 55078
కేటాయించిన ప్రాంతం
దిగువ తల్పిన జిల్లాలతో సహా ఆంధ్రప్రదేశ్: హైదరాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్

మెసర్స్ సుదర్శన్ ట్రేడర్స్ అండ్ కంపెనీ
[illegible]
ఫోన్: [illegible]
Gram: CHOKTRAD
కేటాయించిన ప్రాంతం
దిగువ తల్పిన జిల్లాలతో సహా ఆంధ్రప్రదేశ్: నిజామాబాద్ ఆదిలాబాద్, కరీంనగర్, కర్నూల్, అనంతపూర్ కడప, వరంగల్, నెల్లూరు గుంటూరు తిరుపతి, ఖమ్మం, విశాఖ.

అభిలాషగల హార్డ్‌వేర్, స్టాకిస్టు డీలర్లకు సంబంధించిన హార్డ్‌వేర్ డిస్ట్రిబ్యూటర్లకు నియామకం చేయబడును.

సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ సంస్థ)
5-ఎ: బహదూర్‌షా జాఫర్ మార్గ్, న్యూఢిల్లీ-1.

GAYWAYS